




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:243 సోమవారం, 27-10-2025 పేజీలు : 8 వెల: 3/-



LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


# 'మొంథా' తుఫాన్ ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధం కండి

## విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
## తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి
## రోడ్లు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు
## అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



**అమరావతి, అక్టోబర్ 26 :లక్ష్యం న్యూస్**

మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాలలో మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి... తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు.

### పవర్ సా, జేసీబీలు, క్రేన్లు సిద్ధం చేయండి :

రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. అయితే తుఫాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్లు - పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

### సముద్రంలో పడవలు వెనక్కి రప్పించండి :

మరోవైపు పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని... ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# ఫేక్ ప్రచారాలకు

## కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిన వైసీపీ



**మంగళగిరి ,లక్ష్యం న్యూస్**

వైసీపీ పార్టీ పూర్తిగా ఫేక్ ప్రచారాలకు ప్రతీకగా మారిపోయిందని.. అబద్ధాలను నిజాలుగా చూపించి, నిజాలను దాచిపెట్టడం వైసీపీకి నిత్యకృత్యంగా మారిందని గుంటూరు తూర్పు శాసనసభ్యుల నజీర్ అహ్మద్ మండిపడ్డారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...." కర్నూలు జిల్లా పెద్ద టేకూరు సమీపంలో జరిగిన దుర్ఘటనలో 19 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయం అందేలా చర్యలు ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ, ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, సహాయక చర్యలు చేపట్టే విధంగా ఆదేశించారు. కానీ ఈ ఘటనను రాజకీయంగా వాడుకుంటూ, ఫేక్ ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం వైసీపీ చేస్తున్న తీరు అత్యంత దురదృష్టకరం. వాస్తవాలను పూర్తిగా విస్మరించి, సాక్షి వంటి వైసీపీ అనుబంధ మీడియా సంస్థలు "బెల్ట్ షాప్‌లో మద్యం తాగి ప్రమాదం" అనే అబద్ధపు కథనాలు ప్రచారం చేయడం బాధాకరం" అని ఆవేదన వ్యక్తం చేశారు.బెల్ట్ షాపులో కాదు ప్రభుత్వ లైసెన్స్‌డ్ షాపులోనే శివ శంకర్ మద్యం కొనుగోలు :"ప్రమాదానికి కారణమైన వ్యక్తి శివశంకర్ సాయంత్రం 7 గంటలకు మరియు 8:20 గంటలకు పెద్దటేకూరులోని లైసెన్స్ రేణుక ఎల్లమ్మ వైన్స్ షాప్‌లో మద్యం కొనుగోలు చేశాడు. ఈ విషయానికి సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్ కూడా అందుబాటులో ఉంది. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన లైసెన్స్ షాప్‌ద్వారానే ఆ మద్యం అమ్ముడైనది. అది కల్తీ మద్యం కాదు. ఈ విషయాలు అన్ని నేను చెప్పడంలో ఎక్సైజ్ శాఖ అధికారులే తేల్చారు. అయినప్పటికీ, వైసీపీ నేతలు బెల్ట్ షాప్‌లు, కల్తీ మద్యం పేరుతో అబద్ధపు కథనాలు ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారు" అని మండిపడ్డారు.ఫేక్ ప్రచారాలు చేయడం వైసీపీకి అలవాటు:"ప్రజల భావాలతో ఆడుకోవడం, విషాద ఘటనలను రాజకీయ లాభం కోసం వాడుకోవడం వైసీపీకి అలవాటుగా మారిపోయింది. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రమాదం నుండి వివేకానందరెడ్డి హత్య దాకా, అమరావతిపై చేసిన తప్పుడు ప్రచారం నుండి "పింక్ డైమండ్" కల్పిత కథల దాకాఅంతా అబద్ధ ప్రచారాలే వైసీపీ రాజకీయాల మూలం. ఈ ఘటనలో ప్రభుత్వం పారదర్శకంగా, వేగంగా స్పందించింది. బాధితులకు ఉత్తమ వైద్యం అందించడమే కాకుండా, పునరావాస చర్యలు కూడా ప్రారంభమయ్యాయి. అయినా కూడా వైసీపీ సైకో సోషల్ మీడియా బృందం అబద్ధాల ఆధారంగా ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న సురక్ష యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్ ట్రాక్ చేయగలుగుతున్న విధానం ఈ ప్రభుత్వం ప్రజల ప్రాణ భద్రత పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం. కానీ గతంలో వైసీపీ పాలనలో కల్తీ మద్యం వల్ల 30,000 మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు ఈరోజు ఫేక్ ప్రచారం చేసే నాయకులు ఎక్కడ ఉన్నారు?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటువంటి దుర్ఘటనలపై అబద్ధపు ప్రచారం చేయడం, రాజకీయ లాభం కోసం ప్రజల ప్రాణాలను వాడుకోవడం ఎప్పటికీ సమంజసం కాదని స్పష్టం చేశారు. అలాగే ఫేక్ ప్రచారాలను నమ్మొద్దని, వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా నిజం ఎప్పుడూ వెలుగులోనే ఉంటుందని ఆయన అన్నారు.

## మొంథా తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**- ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

**ఏలూరు, అక్టోబర్, 26 : లక్ష్యం న్యూస్**

మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో ఎలాంటి ఆస్థి, ప్రాణ నష్టాలు కలగకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లను ఆదేశించారు. మొంథా తుఫాన్ పరిస్థితిపై జిల్లాలో పరిస్థితిని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఆదివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లను మంత్రి పార్థసారధి టెలిఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన మొంథా తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున, రాబోయే 3 రోజులపాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలలోని వయో వృద్ధులు, గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులు, చిన్నపిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తీవ్రమైన గాలులు, భారీ వర్షాలకు హోర్డింగ్లు, స్థంబాలు వంటివి నెలకొరిగే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు, పారిశుధ్యం,విద్యుత్ సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో సహాయ చర్యలు కేంద్రాలు పక్కాగా ఏర్పాటు చేయాలని, జిల్లా, మండల అధికారులు సమన్వాయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ,రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్,అగ్రికల్చర్, ఇరిగేషన్,పంచాయతీరాజ్, ఆర్%డ%బి, అధికారులందరూ అప్రమత్తతో ఉండి సమన్వయంతో పని చేసి నివారణ చర్యలు నిర్వహించాలన్నారు.భారీ వర్షాల కారణంగా వాగులు, కల్వర్టులు, కాజ్ వే ల వద్ద వరద నీటి ఉధృతి కారణంగా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా, మండల స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, , త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ఉద్యాన వనాలు, ఆపరాలు,కూరగాయలు, వరి.తదితర పంట నష్టము కలుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎంత మేర నష్టం వాటిల్లిందో పూర్తి వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా



మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయలన్నారు. వర్షాల కారణంగా చెట్లు కూలి రవాణా సౌకర్యాలకు అంతరాయం కలగకుండా తక్షణమే చెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొంటానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ తీరం దాటే సమయంలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ సమయంలో ప్రజలను సాధ్యమైనంత మేర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, బయట ప్రదేశాలలు, చెట్లు కింద నిలబడ వద్దని, నదులు, చెరువులవద్ద ఉండవద్దని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా తుఫాన్ పరిస్థితిని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు మంత్రి పార్థసారథికి వివరించారు.

## వైయస్.జగన్ ప్రభుత్వం లోనే డేటా సెంటర్

# ఏర్పాటుకు ఆదానీతో ఒప్పందం




**రాజమండ్రి: లక్ష్యం న్యూస్**

వైయస్.జగన్ కు మంచి పేరు వస్తుందన్న అక్కసుతోనే విశాఖలో గూగుల్ డేటాసెంటర్ ఏర్పాటులో చంద్రబాబు, లోకేష్ లు ఆదానీ పేరు చెప్పకుండా చివరి వరకు ప్రచారం చేసుకోవడంపై మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... హైదరాబాద్ ఐటీ రంగానికి చంద్రబాబు చేసిందేమీ లేదని, ఒక బిల్డింగ్ కట్టి అంతా తానే చేశానని చెప్పుకోవడం బాబుకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు కూటమి ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందని, రాజమండ్రి, తుని ఘటనలే ఇందుకు నిదర్శనమని తేల్చి చెప్పారు.

## మొంథా' తుఫాన్ ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

**మన్యం జిల్లా పార్వతీపురం లక్ష్యం న్యూస్**



మొంథా తుఫాన్ జిల్లాపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో, ఇతర శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర ప్రాంతాలకు చేరుకొని జిల్లాల్లోని తుఫాన్ ప్రభావాన్ని పర్యవేక్షణ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని అధికారులను నిర్దేశించారు. చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, నీటి సరఫరా విభాగం అధికారులు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## అనుభవం లేని సంస్థకు అంబులెన్స్‌ల

# బాధ్యత అప్పగిస్తారా?


**తాడేపల్లి లక్ష్యం న్యూస్**

ఎలాంటి అనుభవం లేని సంస్థకు ప్రజల ప్రాణాలు కాపాడే 108, 104 అంబులెన్స్‌ల బాధ్యత అప్పగిస్తారా? అంటూ మాజీ మంత్రి విడుదల రజిని ప్రభుత్వాన్ని నిలదీశారు. 108, 104లను కూడా టీడీపీ నేతలు ఆదాయ వనరుగా మార్చుకోవటం దారుణమని ఆమె తప్పుపట్టారు. తమ సంపదను పెంచుకోవటానికి ఆంధ్రుల లైఫ్ లైన్ లాంటి 108, 104లను వాడుకుంటున్నారంటూ విడుదల రజిని దుయ్యబట్టారు. 108, 104ల నిర్వహణ కాంట్రాక్టును టీడీపీ నేతకు కట్టబెట్టటంపై కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి మండిపడ్డారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ప్రభుత్వ తీరును ఎండగట్టారు.




## రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పింది..

**తాడేపల్లి: లక్ష్యం న్యూస్**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్ రావు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు బాటలోనే మంత్రులు పయనిస్తున్నారని, ప్రజల గురించి ఆలోచించడం మానేసి తమ జేబులు నింపుకునే కార్యక్రమంలో వారు బిజీగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు శాంతిభద్రతలు నిర్వీర్యమయ్యాయి, మరోవైపు ప్రజారోగ్యం పడకేసింది, ఇంకోవైపు ప్రకృతి వైపరీత్యాలతో రైతులు కుదేలవుతున్నారని, అయినా కూడా ఈ ప్రభుత్వానికి




చీమకుట్టినట్లుగా కూడా అనిపించడం లేదని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే... రాష్ట్రంలో ప్రభుత్వం అనేది కుప్పకూలిపోయింది. మోస్ట్ సీనియర్ అంటూ డబ్బాలు కొట్టుకునే చంద్రబాబు అత్యంత దారుణమైన, దుర్మార్గ పాలన సాగిస్తున్నాడు. సమకాలీన రాజకీయాల్లో ఇంతటి దరిద్రమైన

## గంగానమ్మ తల్లి పెద్ద కొలుపులు లో భాగంగా

### తొలి ఘట్టం మదర్ సాహెబ్ కి జెండా...!







**కొల్లిపర అక్టోబర్ 26 (లక్ష్యం న్యూస్)**

మండలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న గంగానమ్మ తల్లి పెద్ద కొలుపుల తొలి ఘట్టం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హిందూ సోదరులు ముస్లిం కాలనీకి చేరుకొని మదారసాహెబ్ కు సంబంధించిన జెండాను రామిరెడ్డి బొమ్మ సెంటర్ వరకు మేళ తాళాలతో, డబ్బు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా ప్రత్యేకమైన పురం ఏర్పాటు చేశారు గ్రామ పెద్దలు. జండా నిలిపిన అనంతరం మొక్కుబడులు చెల్లించుకునేవారు అందరూ రామిరెడ్డి బొమ్మ సెంటర్ వరకు చేరుకుని రొట్టెలు, చుట్టలు, నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ సిబ్బంది, కొల్లిపర గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, తదితర గ్రామ ప్రజలు, భక్త మహాశయులు అందరూ పాల్గొన్నారు.

### సూర్యలంక బీచ్ కు యాత్రికుల

## రాకపోకలు పూర్తిగా నిలిపివేత..

### -బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు





**బాపట్ల రూరల్ 26(లక్ష్యం న్యూస్)**

బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పరిధిలోని బీచ్ లన్నిటిని ఆదివారం తాత్కాలికంగా మూసివేయడంతో సూర్యలంక బీచ్ కు విచ్చేసిన యాత్రికులను వెనుతిరిగి పంపించి వేస్తున్న బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు బీచ్ లన్ని మూసివేయటం జరుగుతుందని తెలియజేయడమైనది అన్నారు.మొంథా తుఫాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, ముప్పు నుంచి తప్పించుకునేందుకు ఏలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలో తెలుపుతూ బాపట్ల రూరల్ శ్రీనివాసరావు తెలియజేసారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు

## ఆర్యవైశ్యుల వనమహోత్సవం...



**మంగళగిరి అక్టోబర్ 26 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

పెదవడ్లపూడి వై గార్డెన్లో మంగళగిరి రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వారి వ్రతాలు నిర్వహించారు. సుమారు వందమంది దంపతులు భక్తిశ్రద్ధలతో వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన జరిగింది. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ వ్యవస్థాపకులు దేవతి భగవన్నారాయణ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు సుమారు 4000 మంది హాజరయ్యారన్నారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెంది, సమాజంలో ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాల్లో ఆదర్శంగా ఉండే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రచ్చబండ ఫ్రెండ్స్ సర్కిల్ ప్రతినిధులు చీదెళ్ళ వాసు, నేరెళ్ల మురళి, బోజనపల్లి తాండవ, పసుమర్తి మురళి, కొలిశెట్టి రాము, మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ, రాంప్రసాద్, త్రిపురమల్లు సతీష్, గాదంశెట్టి రామకృష్ణ, వనమా కిరణ్, పువ్వాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంగీతసామ్రాట్ సాలూరి రాజేశ్వరరావు చిరస్మరణీయులు



**తెనాలి అక్టోబర్26(లక్ష్యంన్యూస్)**

సినీసంగీత వినీలాకాశంలో ఒక విశిష్ట స్థానాన్ని పొందిన సంగీత సామ్రాట్ సాలూరి రాజేశ్వరావు ప్రజల హృదయాలలో చిరస్మరణీయులని మహత్మగాంధీ శాంతిఆశ్రమ నిర్వహకులు వజ్రాల రామలింగాచారి కొనియాడారు.స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని మహత్మగాంధీ సేవా శాంతి ఆశ్రమంలో సాలూరి రాజేశ్వరావు వర్ధంతి సందర్బంగా ఆదివారం తెనాలి కల్చరల్ ఫిలింసొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఫిలిం సొసైటీనిర్వహకులు బొల్లిమంత కృష్ణ, ఓతుకోలు మార్కండేయులు,బోడా సుధాకర్,బెల్లంకొండ వెంకట్,కన్నెగంటి మౌనిఖ, కన్నెగంటి సుజాత పాల్గొన్నారు.గాయకులు వెంకట్,మౌనిఖలు సాలూరి స్వరపరచిన చిత్ర గీతాలను ఆలపించారు. సాలూరిసంగీతం లోని గొప్పతనం వివరించారు.

# ముంచుకొస్తున్న తుఫాన్

## సోమవారం గ్రీవెన్స్ డే లు రద్దు

### - మూడు రోజులపాటు

### పాఠశాలలకు సెలవు



గుంటూరు, అక్టోబర్ 26లక్ష్యం ప్రతినిధి మెంథా తుఫాన్ దృష్ట్యా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజిఆర్ఎస్) రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తుఫాన్ దృశ్య ప్రజలు విఐ ప్రయాసలకు వచ్చి పీజిఆర్ఎస్కు రావద్దని కోరారు. మెంథా తుఫాన్ దృష్ట్యా 27, 28,29 - మూడు రోజులు పాఠశాలలకు సెలవులను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. తల్లిదండ్రులు చిన్నారులను బయటకు వదలరాదని కోరారు. ప్రజలు తుఫాను దృష్ట్యా ఇంటివద్దనే ఉండాలనిపిలుపునిచ్చారు. తుఫానుకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 ఏర్పాటు చేశామని దీంతోపాటు డివిజన్ మండల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫానుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు తెలియజేయవచ్చని, అలాగే సమాచారాన్ని తెలుసుకోవచ్చునికలెక్టర్ అన్సా రీ య పేర్కొన్నారు.

## అమెరికా నియంత్రత్వ వైఖరిని నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ

**గుంటూరు అక్టోబర్ 26 లక్ష్యం ప్రతినిధి**

అమెరికా ఆదిపత్య ధోరణిని వ్యతిరేకించాలని ఈరోజు ఉదయం పాత గుంటూరు బి.ఆర్ స్టేడియంలో పాత గుంటూరు శాఖ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎల్.అరుణ మాట్లాడుతూ డోనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం వల్ల అనే దేశాలపై తీవ్ర ప్రభావం పడిందని ముఖ్యంగా మన వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలపై కూడా దీని ప్రభావం ఎంతో పడిందని మన దేశ సార్వభౌమత్వానికి స్వతంత్ర విదేశాంగవిధానానికితూట్లుపొడుస్తుందని అన్నారు. దిగుమతి సుంకాలు విధించి మన దేశంపై దిగుమతి సుంకాలు, విధించడం వల్ల టెక్స్టైల్, దుస్తులు, రొయ్యలు ,చేపలు అన్నిటిపై తీవ్ర ప్రభావం మన రాష్ట్రం పై పడితీవ్రంగా నష్టపోయిందని ట్రంప్ అక్రమ వలసదారుల పేర్లతో భారతీయులను సంకెళ్లు వేసి పంపితే టిడిపి కూటమి ప్రభుత్వ0, వైసీపీ ప్రభుత్వం మౌనంగా ఉండి ఏమీ అనలేక పోయిందని భారతీయులు అభద్రతతో అమెరికాలోబతుకుతున్నారని అన్నారు. మన దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడాలని అందుకోసం అందరం ఒకటే ప్రభుత్వాల మీద ఒత్తిడి పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత గుంటూరు శాఖ సభ్యులు టి. శ్రీనివాస్, కే. గంగాధర్ రావు, జె. నాంచారయ్య, ఎస్కే. సైదా బాషా ,నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మంథ తుఫాను పై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

### ముందస్తు జాగ్రత్తల పై సమావేశం : ఎంపీడీవో

**కొల్లిపర అక్టోబర్ 26 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంథ తుఫాను సంభవిస్తున్న కారణంగా ముందస్తు జాగ్రత్తలు మరియు తీసుకోవాల్సిన చర్యల గురించి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఎంపీడీవో వి విజయలక్ష్మి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం ఈరోజు, రేపు, మరసటి రోజు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా మారుతుందని తెలిపారు. ఈ తుఫాన్ కు మంథ తుఫాన్ అనే పేరు పెట్టారని తెలిపారు. ఈరోజు రాష్ట్రంలో కొద్దిపాటి మోస్తారు వర్షాలు కురుస్తాయని, రేపు ఈదురు గాలులతో కూడిన వర్షాలు అధికంగా పడవచ్చు అని అధికారులకు తెలియపరిచారు. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఎక్కువగా సంభవించడం వల్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం కురిసేటప్పుడు ఎవ్వరూ ఆరు బయట తిరగవద్దని, రైతులు పొలాల్లోకి వెళ్ళవద్దు అని , అలాగే కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి లంక గ్రామాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎవరు నీటి ప్రవాహం వద్దకు వెళ్లొద్దని హెచ్చరించారు. అధికారులు కూడా తమ విధులకు సెలవులు పెట్టొద్దని తెలిపారు. వర్షం ప్రభావతి ప్రాంతాలలో పర్యటించి ప్రజల్లో అప్రమత్తం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో యం ఆర్ ఓ సిద్ధార్థ , ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో సి హెచ్ భార్గవ్ , మండల %ూజు =ఔా, ూజు ౖా=, ూజు% ఎలక్ట్రికల్, పశువైద్యాధికారి, %ూదీవీ% కోఆర్డినేటర్, పంచాయతీ కార్యదర్శులు, %ఎ=ూ% లు, మరియు ఇతర సిబ్బంది హాజరైనారు.



## అమరావతి రోడ్డు లం లోరాధాకృష్ణ టవర్స్ ప్రారంభం

**గుంటూరు అక్టోబర్ 26 లక్ష్యం ప్రతినిధి**

గుంటూరు రూరల్ లోని లాం గ్రామంలోని చలపతనీరింగ్ కళాశాల వద్ద నూతనంగా ఆదివారం రాధాకృష్ణ టవర్స్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఇన్ఫ్రా వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, బిల్డర్స్ ,ప్లాట్ దార్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్ఫ్రా రాధాకృష్ణ టవర్స్ ఆర్గనైజర్స్ దుర్గ మధుసూదన్ రావు, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మార్రెడ్డి శ్రీనివాసరెడ్డి, రామాంజనేయరెడ్డి తదితరులు ఇన్ఫ్రా బ్రోచర్ను విడుదల చేశారు .రాజధాని అమరావతికి కీలకమైన అమరావతి రోడ్ లో తమ రాధాకృష్ణ టవర్స్ ను ఏర్పాటు చేశామన్నారు. విశాలమైన వసతులతో 200 రోడ్ల వెడల్పుతో ఏర్పాటు చేసిన ఈ ఇన్ఫ్ర 9 అంతస్థులతో వెలుగొందుతుందన్నారు. డబల్ బెడ్ రూమ్ ప్లాట్స్, త్రిబుల్ బెడ్ రూమ్ ప్లాట్స్, షాపింగ్ మాల్స్, గ్రౌండ్ వాకింగ్ తో విశాలంగా రాధాకృష్ణ టవర్స్ ను అందుబాటులో ఉంచామన్నారు .రాజధానికి కీలకమైన మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఈ రాధాకృష్ణ టవర్స్ ను రాజధాని వాసులే కాకుండా ఎన్నారైలు. ప్రవాస ఆంధ్రులు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్గనైజర్ దుర్గా మధుసూదన్ రావు కోరారు ముఖ్యంగా రాధాకృష్ణ టవర్స్ లో ప్రత్యేకంగా అన్ని వసతులతో ప్లాట్లు అరేంజ్మెంట్ చేశామని చెప్పారు.ప్రస్తుతం గజం 75 వేల చొప్పున ఉందని భవిష్యత్తులో రెండున్నర నుంచి 3 లక్షల వరకు చేరుకుంటుందని ఆయన చెప్పారు. ఇప్పటికే ప్లాట్స్ బుకింగ్ పెరిగిందని, త్వరలో మొత్తం తొమ్మిది అంతస్తుల్లో ప్లాట్స్ బుకింగ్ పూర్తవుతుంది అని ,ఖాళీగా ఉన్న ప్లాట్స్ అన్ని,టిని కూడా ఔత్సాహిక గృహ




వినియోగదారులు, ముఖ్యంగా ఎన్నారైలు, ప్రవాసాంధులు సద్వినియోగం చేసుకోవాలని దుర్గా మధుసూదన్ రావు కోరారు. అలాగే టవర్స్ స్థల సమకూరు గారు రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామాంజనేయరెడ్డి మాట్లాడారు. గుంటూరుకి , రాజధానికి మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన ఈ టవర్స్ ను సాధారణ వ్యక్తులే కాకుండా , ఎన్నారైలు, ప్రవస ఆంధ్రులు, స్థానిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షాపింగ్ మాల్స్, వాకింగ్ గ్రౌండ్స్ అన్ని ఏర్పాటు చేశామని, బయటికి వెళ్లే పరిస్థితులు లేకుండా తొమ్మిది టవర్స్ ను నిర్మించామన్నారు. చుట్టూ విశాలమైన వాతావరణంతో గుంటూరు కాదు, యావత్ అమరావతి నగరం కని కనిపించేలా టవర్ ను రూపొందించామని చెప్పారు. డబల్ బెడ్ రూమ్ ప్లాట్స్ 1200 నుంచి 1350 స్క్వేర్ ఫీట్ వరకు అందుబాటులో ఉన్నాయని, త్రిబుల్ బెడ్ రూమ్స్ 1600నుండి 2050 వరకు స్క్వేర్ ఫీట్స్ అందుబాటులో ఉన్నాయని మధుసూదన్ రావు వెల్లడించారు. వీఐపీలు, పారిశ్రామికవేత్తలు ఈ లాంలోని ,మెయిన్ రోడ్ లోని రాధాకృష్ణ టవర్స్ అపార్ట్మెంట్స్ ను ,ప్లాట్లును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాధాకృష్ణ టవర్స్ సమన్వయకర్త మార్రెడ్డి శ్రీనివాసరెడ్డి తో కలిసి రాధాకృష్ణ అపార్ట్మెంట్స్ ప్లాట్స్ బ్రోచర్ను మధుసూదన్ రావు విడుదల చేశారు.

| COMMAND CONTROLE CENTER | | |
|---|---|---|
| CHIRALA DIVISION | | |
| S.N. | Name | Mobile |
| 1 | Chirala | 9866714831 |
| 2 | Addanki | 9490729207 |
| 3 | Inkollu | 7702614450 |
| 4 | Korisapadu | 7993575924 |
| 5 | Chinnaganjam | 9052036849 |
| 6 | Santhamaguluru | 9866882160 |
| 7 | Karamchedu | 9966081890 |
| 8 | J.Panguluru | 9000811918 |
| 9 | Ballikurava | 9553480119 |
| 10 | Vetapalem | 9985527991 |
| REPALLE DIVISION | | |
| S.N. | Name | Mobile |
| 1 | Repalle | 8639217261 |
| 2 | Nagaram | 9959303789 |
| 3 | Amarthalur | 9494027916 |
| 4 | Vemuru | 9397601694 |
| 5 | Nizampatnam | 8520924882 |
| 6 | Tsunduru | 9492923803 |
| 7 | Bhattiprolu | 8179886300 |
| 8 | Kollur | 7794894544 |
| 9 | Cherukupalli | 9676459181 |
| BAPATLA DIVISION | | |
| S.N. | Name | Mobile |
| 1 | Bapatla(U) | 7989470677 |
| 2 | Bapatla | 6300192109 |
| 3 | Karlapalem | 9701051226 |
| 4 | Pittalavanipalem | 9515319946 |
| 5 | Parchur | 9966888650 |
| 6 | Martur | 6305119331 |
| 7 | Yeddanapudi | 8790652731 |
| RDO'S | | |
| S.N. | Name | Mobile |
| 1 | R.D.O BAPATLA | 9440853213 |
| 2 | R.D.O CHIRALA | 8712655910 |
| 3 | R.D.O REPALLE | 08648213795 |

## బాపట్ల జిల్లా కలెక్టరేట్

## కమ్యాండ్ కంట్రోలో రూమ్ ఏర్పాటు

ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన కమ్యాండ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా లో తుఫాన్ ప్రభావంతో పై అధికారులు తీసుకోవలసిన చర్యలు పై జిల్లాలోని జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు, యం పి డి ఓ లు,తహశీల్దార్లు వివిధ శాఖల జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఆర్ డి ఓ.గంగాధర్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ల వారీగా మండలాల వారీగా కంట్రోల్ రూమ్ నంబర్లను తెలియజేశారు.

## రేపల్లె డివిజన్లో మోంతా తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుంది: కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల అక్టోబర్ 26(లక్ష్యం న్యూస్)**
రేపల్లె డివిజన్ పరిధిలో మొ%శీ%తా తుఫాన్ ప్రభావం ఎక్కువుగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.
ఆదివారం సాయంత్రం రేపల్లె రెవిన్యూ డివిజన్ కేంద్రంలో మొ%శీ%తా తుఫాన్ నేపథ్యంలో యంత్రాంగం మున్సిపల్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని,ఎస్టీ కాలని ఆర్డీఓ ను,మున్సిపల్ కమిషనర్ తో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ రేపల్లె డివిజన్ పరిధిలోమొ%శీ%తా తుఫాన్ ప్రభావం ఎక్కువుగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోమవారం ఉదయం నుండి తుఫాన్ ప్రభావం ఉంటుందని తెలిపారు. రేపల్లె డివిజన్ పరిధిలో అన్ని సచివాలయ పరిధిలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉరుములు మెరుపులతో కూడిన ఈదురు గాలులు వర్షం రావడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ అన్ని చర్యలు తీసుకోవడం




జరిగిందని,ప్రభుత్వ అధికారుల కు ప్రజలు సహకరించాలన్నారు.లోతట్టు ప్రాంతాల లో ఉన్న ప్రజల కోసం సచివాలయ పరిధిలో అన్ని రకాల సదుపాయాలతో పునరావాస కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిందని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అధికారులకు సహకరించి పునరావాస కేంద్రాలకు చెరుకు వలన్నారు.మత్స్యకారులు ఎవ్వరు కూడా సముద్రం లోకి,కృష్ణ నదిలోకి,వాగులు వంకలు వద్దకి చేపల వేటకు వెళ్లరాదని తెలిపారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగిన ఆర్డీఓ ఆఫీసు లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయాలని ప్రజల కు చూచించారు.అంతకుముందు రేపల్లె మండలం కేంద్రంలో లోతట్టు ప్రాంతంలో ఉన్న ఎస్టీ కాలనీ, రేపల్లె డివిజన్ కేంద్రం మున్సిపల్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం ను మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. కాలనీ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆర్డీఓ ను ఆదేశించారు.మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ కాల్వలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.సి హెచ్ సి లో అన్నిరకాల మందులు,డాక్టర్లు సిబంది అందరూ సిద్ధంగా ఉండలని డాక్టర్లు ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ యన్.రామలక్ష్మి,మున్సిపల్ కమిషనర్, తహాశీల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## మోదీ-ఆదాని కుంభకోణం బట్టబయలు

**గుంటూరుఅక్టోబర్ 26 లక్ష్యం ప్రతినిధి :**
దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మిత్రులను ప్రోత్సహిస్తూ ప్రజల ఆస్తులను, పొదుపు సొమ్మును బహూకరిస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం కొత్తపేటలోని మల్లయ్య లింగం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలు కష్టపడి పొదుపుగా పెట్టిన ఎల్ఐసీ సొమ్మును కార్పొరేట్ శక్తులకు, ముఖ్యంగా మోదీ మిత్రుడు గౌతమ్ ఆదానికి అప్పగించేవిధానాన్ని అమెరికా పత్రిక వాషింగ్టన్ పోస్ట్ బట్టబయలు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజల నమ్మకాన్ని ద్రోహంగా మార్చడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను కొద్దిమంది మిత్ర వ్యాపారుల చెరలోకి నెడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు., "ప్రజల కష్టార్జిత పొదుపులు కార్పొరేట్ కంపెనీల కఫాల్లోకి వెళ్లేలా చేసే ఈ దుష్ప్రవర్తన ప్రజాస్వామ్యానికి ముప్పు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు ప్రజల సంక్షేమం కంటే కొద్దిమంది లాభాలకే దారితీస్తున్నాయి" అని పేర్కొన్నారు.ఈ దుర్మార్గ పాలనపై ప్రజలు ఉద్యోగులు మెలకువ పొంది తిరగబడే రోజులు దూరంలో లేవని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా నిరసనల అలలు ఉప్పొంగే రోజులు సమీపిస్తున్నాయని అజయ్‌కుమార్ స్పష్టం చేశారు



## ప్రపంచానికి వెలుగునిచ్చేది సూర్యుడైతే,సమాజానికి వెలుగునిచ్చేది ఉపాధ్యాయులు
### -పీ.ప్రసూన,ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్,గుంటూరు జిల్లా.

సత్తెనపల్లి,అక్టోబర్ 26(లక్ష్యం న్యూస్): సత్తెనపల్లి పట్టణంలోని టీచర్ మస్తాన్ ఐటీఐ కాలేజీ నందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలోని ఉత్తమ గురువులను సన్మానించి విద్య అందించడం ద్వారా, వారు సమాజానికి చేస్తున్న సేవలను కీర్తించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పీ.ప్రసూన మాట్లాడుతూ.. ప్రపంచానికి వెలుగునిచ్చేది సూర్యుడు అయితే సమాజానికి వెలుగునిచ్చేది ఉపాధ్యాయులని అన్నారు. సత్తెనపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి సన్మార్గంలో నడవడానికి మూల కారణం, ముఖ్య కారణం మనకు అక్షరాలు నేర్పించిన చదువు చెప్పిన గురువులు.అంతటి మహత్తరమైన శక్తి ఒక్క ఉపాధ్యాయులకే ఉందని అన్నారు. సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఒక వ్యక్తి కీర్తింపబడుతున్నాడు అన్నా, గౌరవించబడుతున్నాడు అన్నా,దాని వెనుక ఉపాధ్యాయుల





హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవము...

పాత్ర ఎంతో ఉందని అన్నారు. కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 36 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను శాల్వా,మెమొంటోతో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్కాలర్స్ ఆర్ఆర్పీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఇమ్మానియేల్, కిమ్స్ డాక్టర్ నాగ ప్రత్యూష , హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, ఎక్సైజ్ ఎస్సై నాగలక్ష్మి, టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ రమేషు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు..

## దివ్యాంగుల సేవ భగవంతుడి సేవ కంటే గొప్పది

### మాచర్ల పట్టణంలో సూర్యకిరణ్ ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు రూ.30 వేల ఫిజియోథెరపీ పరికరాలు వితరణ

మాచర్ల, అక్టోబరు 26 (లక్ష్యం న్యూస్ ):
ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు చేసే సేవ భగవంతుడికి చేసే సేవ కంటే గొప్పదని రోటరీ జిల్లా 3150 డిసీజెస్ అండ్ ప్రివెన్షన్ చైర్మన్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య పేర్కొన్నారు. పట్టణంలోని మండాది రోడ్డులో గల సూర్యకిరణ్ ప్రత్యేక పాఠశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ ఎస్. మురహరి రావు, కల్పనా దేవి దంపతులు సుమారు రూ. 30 వేల విలువైన ఫిజియోథెరపీ పరికరాలను పాఠశాల డైరెక్టర్ జనార్ధన్, ఫిజియోథెరపీ ట్రైనర్ ప్రత్యూషకు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకోటయ్య మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థుల ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్త వహించాలని, దీనికి అవసరమైన నిధులను రోటరీ క్లబ్ ద్వారా తప్పక అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ జిల్లా డైరెక్టర్ ఇక్కుర్తి శంకర్, లవ్ అండ్ లాఫ్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ మరో రూ. 20,000 అవసరమైన పరికరాలు అందించడంలో ముందుకు వచ్చారు.ఎన్నారై మెడికల్ కాలేజ్ అడిషనల్ ప్రొఫెసర్ డి. నాగరాజు మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు




చెరుకూరి నరసింహారావు, కె.పి.సిద్ధం రాజు, నాగార్జున రెడ్డి, నిమ్మగడ్డ సురేఖ, కర్నాటి శ్రీనివాసరావు, డాక్టర్ మూడవత్ దశరథ్ నాయక్, పఠాన్ నాగూర్ వలి, లవ్ అండ్ లాఫ్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
రాష్ట్ర



ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ మాజీ సభ్యులు, సీనియర్ రిపోర్టర్ షేక్ మస్తాన్ వలి సోదరులు షేక్ నబిసాకుమార్తె వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరైఆ నూతన వధూవరులను ఆశీర్వాదించరు. పట్టణంలోని, నన్నపనేని కళ్యాణమండపం నందు జరుగుచున్న మేదూరి శ్రీనివాసరావు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుహాజరై, ఆ నూతన జంట సాహితి ప్రియ – ప్రశాంత్ ను ఆశీర్వాదించరు. నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామానికి చెందిన ఓల్లెపు శ్రీనివాసరావు కుమారుని వివాహం ఇటీవల జరిగిన నేపథ్యంలోమాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వారి స్వగృహానికి వెళ్లిఆ నూతన వధూవరులు రానా – పద్మజను ఆశీర్వాదించరు. గుంటూరు పట్టణంలోని, బండ్లమూడి గార్డెన్స్ నందు జరుగుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిల్పారామం చైర్మన్ చేరెడ్డి కోటిరెడ్డి కుమారుని వివాహ వేడుకకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుహాజరై, ఆ నూతన వధూవరులు వివేక్ రెడ్డి – మానస రెడ్డిను ఆశీర్వాదించరు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ రఫ్ఫాని, బండారుపల్లి సత్యనారాయణ,జవ్వాజి మదన్, కామినేని సాయిబాబు, తుపాకుల అప్పారావు, గట్టినేని రమేష్, పిల్లి కోటేశ్వరరావు, షేక్ కరీముల్లా, షేక్ ఖాజా మొహిద్దీన్,పెద్ద కమ్మ శ్రీనివాసరావు, నందిగం శివయ్య,







## మొంథా తుఫాన్‌పై ప్రభుత్వ విప్,
## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కీలక ఆదేశాలు..

మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. ఆదివారం నాడు ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ తుపాన్ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నదని నియోజకవర్గంలోని ప్రతి శాఖధికారులు తమ తమ పరిధిలో జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ విప్, ఎం ఎల్ ఏ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. ఈ తుపాన్ సమయంలో గంటకు 100 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీసే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ప్రభుత్వం ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తిగా సిద్ధంగా ఉంది. అవసరమైతే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయి ప్రజలను ముందుగానే అక్కడకు సురక్షితంగా తరలించాలని. ప్రజలు కూడా అధికారులతో సమన్వయంతో వ్యవహరిస్తూ ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలి," అని ఆమె సూచించారు.అలాగే, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని, తుపాన్ సమయంలో పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించి కాపాడుకోవాలని సౌమ్య గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుపాన్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో విద్యుత్, నీటి, ఆహార సరఫరా వంటి అత్యవసర సేవల్లో అంతరాయం రాకుండా అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆమె సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా వాహన తనిఖీలు
### - మైనర్ లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు
### - 10 వాహనాలు సీజ్







**మంగళగిరి అక్టోబర్ 26 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మంగళగిరి గ్రామీణ పోలీస్ ప్రత్యేక చర్యలు.గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు జంక్షన్, ఎన్ఆర్ఐ జంక్షన్, హైవే ప్రాంతాల్లో బృందాలుగా ఏర్పడి వాహనాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు...తనిఖీలలో త్రిబుల్ రైడింగ్, మైనర్ బాలురు వాహనాలు నడపడం, అధిక వేగంతో వాహనాలు నడపడం, వాహనాలకు అవసరమైన పత్రాలు లేకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలను గుర్తించి 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు...ఈ సందర్భంగా ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ ౧ "రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. తల్లిదండ్రులు మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వకూడదు..మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. వాహనదారులు సరైన డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు...త్రిబుల్ రైడింగ్ చేయడం నేరం" అని సూచించారు...రోడ్డు భద్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ పునరుజ్జీవానికి కూటమి ప్రభుత్వం కృషి
### కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటనారాయణమూర్తి



తెనాలి అక్టోబరు26(లక్ష్యంన్యూస్) గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ సమక్షేమం కోసం ఏర్పాటుచేసిన వెల్ఫేర్ కార్పొరేషన్ ను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసిందని కార్పొరేషన్ డైరెక్టర్ ఆకెళ్ళ వెంకటనారాయణమూర్తి పేర్కొన్నారు. స్థానిక నాజరపేటలోని విద్యాసంకర భారతి నరసింహ సదనంలో వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్తిక సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షులు అమ్మని సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటనారాయణమూర్తి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రూపురేఖలు లేకుండా కేవలం బోర్డులకే పరిమితమైన బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ కు కూటమి ప్రభుత్వం పునరుజ్జీవపరచి బ్రాహ్మణుల సంక్షేమం కోసం గా పాటుపడేందుకు కృషి చేస్తుందని అన్నారు. గతంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటినీ అమలు పరచడంతో పాటు బ్రాహ్మణ కోపరేటివ్ బ్యాంకు ద్వారా సభ్యత్వం పొందిన బ్రాహ్మణులకు రుణ సదుపాయంతో పాటు అనేక పథకాల ద్వారా ఆర్థిక పరిపుష్టిని పొందేందుకు పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. ఎప్పటికప్పుడు బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ వంతు సహకరిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కోశాధికారి పులిపాక ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ యువతి యువకులకు ఉద్యోగ కల్పన నిమిత్తం గా ఈనెల 16వ తేదీన గుంటూరులో మెగా బ్రాహ్మణ ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నామన్నారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ తెనాలి పట్టణంలో సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మితమైన నృసింహ సదనంలో బ్రాహ్మణ శాకీయులు శుభకార్యముల నిర్వహించుకునేందుకు అనుగుణంగా అన్ని సౌకర్యాలను కల్పించామన్నారు. అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బ్రాహ్మణ కార్తిక సమారాధన ద్వారా బ్రాహ్మణుల ఐక్యతను చాటుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తాడేపల్లి నాగ సుబ్రహ్మణ్యం దంపతులు ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ కుటుంబాల వారు సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. సామూహికంగా లలిత విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ హనుమాన్ చాలీసా పారాయణ లక్ష్మీ దామోదర పూజ జరిపారు. పండితులు నమ్మక చమకాలు రుద్రం పంచ సూక్తులు పారాయణ చేశారు రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య గుంటూరు జిల్లా కార్యదర్శి ఎం మురళి జిల్లా అధ్యక్షులు శంకరమంచి లలిత శాస్త్రి సమాఖ్య ప్రతినిధులు కుందేటి సుబ్రహ్మణ్యం కామేశ్వరరావు తిరుమల రావు ప్రభాకర్ శాస్త్రి ఆంజనేయులు తమిరిశ రఘు మేడూరు శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో తుఫాన్ ముప్పుపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని
### హెచ్చరించిన నగర మేయర్ రవీంద్ర ,కమిషనర్ శ్రీనివాసులు



**గుంటూరు అక్టోబర్ 26 లక్ష్యం ప్రతినిధి** నగరంలో భారీ తుఫాన్ రానున్న నేపథ్యంలో నగరపాలక సంస్థఅధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు ఆదివారం శ్రీ వెంకటే.శ్వర విజ్ఞాన మందిరంలో నగరపాలక సంస్థ అధికారూలతోభేటీ అయ్యారు. అలాగే నగరంలోని అన్ని సచివాలయాల కార్యదర్శి లతో భేటీ అయ్యారు. ముఖ్యంగా తుఫాన్ నేపథ్యంలో నగరంలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా, రోడ్లు జలమయమై ప్రజలు అవస్థలు పడకుండా అధికార యంత్రాంగం, సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని సూచించారు .ముఖ్యంగా మూడు వంతె.నల సెంటర్, కంకరగుంట బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో నీ కాలనీలో నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడకుండా అలర్ట్ కావాలన్నారు.బాధితుల పునరావాసచర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, పోలీస్ యంత్రాంగం, ట్రాఫిక్ యంత్రాంగం, నగరపాలక సిద్ధ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు 24 గంటలపాటు ప్రజ.లకు నగర పరిధిలో ఏ ఇబ్బందులు ఎత్తకుండా అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ రవీంద్ర క,మిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు.

# మందా తుఫాను సేవలకు సిద్ధంగా ఉండాలి

## నియోజకవర్గ ప్రత్యేక అధికారి విజయరాజు




**దెందులూరు , అక్టోబర్ 26: (లక్ష్యం)**
మందా తుఫాను సేవలకు దెందులూరు నియోజకవర్గం లో అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు అందరితో సమన్వయమై సేవలకు సిద్ధంగా ఉండాలని దెందులూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయరాజు అన్నారు. ఆదివారం సాయంత్రం దెందులూరు ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెట్రి సెల్వి ఆదేశాల మేరకు నియోజకవర్గం సమన్వయ సమావేశం జరిగింది. నియోజకవర్గ ప్రత్యేక అధికారి విజయరాజు మండల ప్రత్యేక అధికారి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ మూడు రోజులు పాటు ఏ స్థాయి ఉద్యోగికి సెలవు ఇవ్వడం జరగదన్నారు. గ్రామస్థాయిలో జరిగిన తుఫానుకు సంబంధించి ప్రతి విషయాన్ని వెంటనే మండల ,జిల్లా స్థాయి అధికారులకు విధిగా తెలియజేయాలన్నారు. సెల్ఫోన్లను పూర్తిస్థాయిలో ఛార్జింగ్ పెట్టుకోవాలని ప్రమాదకర పరిస్థితులు ఉన్న ప్రాంతాలను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఆర్ అండ్ బి శాఖ అధికారులు బాధ్యతను సుదీర్ఘంగా వివరించారు. తుఫాను అనంతరం ప్రతి గ్రామ శివారు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. ముందస్తు చర్యలను వివరించారు. దెందులూరు తాసిల్దార్ బి సుమతి మాట్లాడుతూ దెందులూరు, అలుగులగూడెం మధ్య ఉన్న సైఫెన్ ప్రమాదకర స్థాయిలో ఉందని సంబంధిత ఉద్యోగులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డివిజనల్ ఇంజనీర్ వివేకానంద ,ఏలూరు రూరల్ తాసిల్దార్ జి విజయకుమార్ రాజు, దెందులూరు ఇన్చార్జి ఎంపీడీవో షరీఫ్ ,పెదవేగి ఎంపీడీవో కే హెచ్ వి ఎస్ రవికుమార్ ,ఏలూరు రూరల్ ఎంపీడీవో నాగరాజు కుమారి దెందులూరు మండల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ అన్ని శాఖల దెందులూరు నియోజకవర్గం లో నాలుగు మండలాల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి, పుకార్లు నమ్మవద్దు

**బాపట్ల అక్టోబర్ 26(లక్ష్యం న్యూస్)**
బాపట్ల జిల్లా పరిధిలో 'మొంథా' తుఫాన్ ప్రభావం దృష్ట్యా జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఆదివారం కలెక్టర్ కార్యలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజల భద్రతకు సంబంధించి పలు సూచనలు చేశారు.అధికారిక సమాచారం కోసం మొబైల్ ఫోన్‌ను ఛార్జ్ చేసి ఉంచుకోవాలని, అత్యవసర హెచ్చరికల కోసం ఎస్ఎంఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.సోషల్ మీడియాలో లేదా ఇతరుల ద్వారా వచ్చే తప్పుడు సమాచారం, పుకార్లను నమ్మవద్దని, భయాందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లవద్దని,



వాహన ప్రయాణాలు చేయవద్దని సూచించారు.ఇంటి విద్యుత్ ప్రధాన స్విచ్‌ను ఆఫ్ చేసి, ఎలక్ట్రిక్ ఉపకరణాలను ప్లగ్ నుంచి తీసేయాలని, తెగిపోయిన తీగలు, స్తంభాలను తాకరాదని హెచ్చరించారు. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు వంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు.శుభ్రమైన తాగునీరు, చెడిపోని ఆహారం, మందులు, టార్చ్, బ్యాటరీలు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు, ముఖ్య పత్రాలు వంటి అత్యవసర కిట్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.మత్స్యకారులు సముద్రం లేదా వాగుల్లో చేపల వేటకు వెళ్లకూడదని, సహాయం అవసరమైతే జిల్లా కంట్రోల్ రూమ్ 08643-220226 నంబర్‌కి సంప్రదించాలని సూచించారు.పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వదిలివేయాలని, విలువైన వస్తువులు, పత్రాలను వాటర్ ప్రూఫ్ కంటైనర్‌లో ఉంచాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని, సమీప పీహెచ్‌సీలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ప్రతిపాటి





**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ కళ్యాణమండపం నందు జరుగుచున్న సాయి వికాస్ స్కూల్ అధినేత నరిశెట్టి వీరాస్వామి కుమారుని నూతన వస్త్ర బహుకరణ వేడుకకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావుహాజరై, ఆ చిన్నారి ఉదయ్, కిరణ్ లను ఆశీర్వదించరు. పట్టణంలోని పురుషోత్తపట్నం కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి భాస్కరరావు కుమారుడు వెంకట శివకుమార్ కుమార్తె సాయి దీక్షిత పుష్పలంకరణ వేడుకకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, ఆ చిన్నారిని దీవించరు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ రఫ్ఫాని, జవ్వాజి మదన్, కామినేని సాయిబాబా, కె.బి రోడ్డు మస్తాన్ వలి, మస్తాన్ వలి, తుపాకుల అప్పారావు, గట్టినేని రమేష్, పిల్లి కోటేశ్వరరావు,తోట బ్రహ్మాస్వాములు, దేవిరెడ్డి రామచంద్రుడు, దేవిశెట్టి సుబ్బారావు, కూనపరెడ్డి పూర్ణ, విడదల సాంబయ్య, గోవింద్ శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కాకాని శివాలయంలో కార్తీకమాస సందండి



**పెదకాకాని అక్టోబర్ 26. లక్ష్యం న్యూస్ :**
పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక ఆదివారం వేకువజాయున గం.4.00 ఆదివారంనుండి శ్రీ స్వామి వారి దర్శనము కార్తీకమాసము మొదటి ఆదివారము పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్కైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ ల్కైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూల్కైనులు నడిపారు. కార్తీకమాస మొదటి ఆదివారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ శానిటేషన్ విషయమ్కై ఎప్పటికప్పుడు ప్రత్యేక శద్ధ వహించారు. ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ నిత్య అన్నప్రసాదమును ప్రారంభించి భక్తులకు స్వయముగా వడించారు. అన్నప్రసాదము భక్తులు అధిక సంఖ్యలో స్వీకరించినారు. క్యూల్కైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. చిలకలూరిపేట వాస్తవ్యులు హైకోర్టు న్యాయవాది వరికూటి సూర్య కిరణ్‌కుమార్ దంపతులు నిత్య అన్నప్రసాదమునకు రూ.50,116/-లు సమర్పించినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు.ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్తీకమాస సాయం సంధ్య వేళ అర్చకస్వాములు ప్రత్యేక పూజలు అనంతరము కార్తీక ఆకాశ దీపమును ఏర్పాటు చేసినారు. పోలీసు, ఫైర్, వైద్య, పంచాయితీ తదితర శాఖలు సేవలు అందించారు. పెదకాకాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు నారాయణస్వామి శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఆదివారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.7,50,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.ఆదివారము శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో విజయనగరం జిల్లా లా అండ్ ఆర్డర్ యస్.పి., వివిధశాఖల అధికారులు తదితరులు ఉన్నారు.కార్తీకమాస పర్వదినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన ఉపకమీషన గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.



# తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం జరగవలసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలికంగా రద్దు



**బాపట్ల అక్టోబర్ 26 (లక్ష్యం న్యూస్)**
తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో, ది: 27.10.2025 న సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరగవలసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు ఆదివారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

# శివపార్వతి మ్యారేజ్ బ్యూరో పరిచయ వేదిక

**- నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు**
**- శ్రీ యాగంటి మల్లికార్జున రావు**



**మాచర్ల అక్టోబర్ 26 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**
మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్ నందు బిజెపి నాయకులు రజక వృత్తిదారుల సంఘం డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య. ఆధ్వర్యంలో శివ పార్వతి మ్యారేజ్ బ్యూరో స్థాపించటం శుభసూచకమని అన్ని కులాలకి సంబంధించి వివాహ సంబంధాలు కుదర్చటమే ఈ మ్యారేజ్ బ్యూరో స్థాపన లక్ష్యమని యాగంటి మల్లికార్జునరావు అన్నారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని ఈశ్వరయ్య శుభాకాంక్షలు తెలియజేశారు..

# తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం జరగవలసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలికంగా రద్దు



**బాపట్ల అక్టోబర్ 26 (లక్ష్యం న్యూస్)**
తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో, ది: 27.10.2025 న సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరగవలసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్ ఐఏఎస్ గారు ఆదివారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

## మొంథా తుపాన్ నేపథ్యంలో

# ఆరోగ్య శాఖ 24 గంటలు విధుల్లో ఉండాలి..

## ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.విజయమ్మ

**బాపట్ల అక్టోబర్ 26 ( లక్ష్యం న్యూస్):**
మొంథా తుపాన్ ప్రభావం దృష్ట్యా బాపట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. బాపట్ల జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. విజయమ్మ పర్యవేక్షణలో ఆరోగ్య శాఖ పూర్తి స్థాయి సన్నద్ధత చర్యలు తీసుకుంటాం అని అన్నారు.తుపాన్ ప్రభావం ఉండే అవకాశమున్న తీర ప్రాంత మండలాల్లో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర చికిత్సా పరికరాలు, ఔషధాలు, పాముకాటు మందులు, ఓర్స్ ద్రావణాలు, ప్రథమ చికిత్స సామగ్రి సమృద్ధిగా నిల్వ చేశారు.అవసరమైతే తుపాన్ ప్రభావిత ప్రాంతాలకు తక్షణమే తరలించేందుకు మొబైల్ మెడికల్ టీమ్‌లు సిద్ధంగా ఉంచబడ్డాయి చెప్పారు. అలాగే, వ్యాధుల వ్యాప్తి నివారణకు డీసీటీ (డిసీజ్ కంట్రోల్ టీమ్‌లు)అన్ని ఆసుపత్రులు 24 గంటల విధుల్లో ఉండాలని వైద్య అధికారులు ఆదేశించారు. వైద్య సిబ్బంది తుపాన్ సమయంలో ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.ప్రజలు తుపాన్ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, వర్షపు నీరు కలిసిన తాగునీటిని వినియోగించరాదని, అనారోగ్య లక్షణాలు కనపడిన వెంటనే పునరావాస కేంద్రాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో కానీ లేక సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసారు.



# నేడు వెల్దుర్తికి సీఎం చంద్రబాబు, లోకేష్ రాక




**వెల్దుర్తి : అక్టోబర్ 26 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**
వెల్దుర్తి మండల కేంద్రంలో సోమవారం అంగరంగ వైభవంగా జరగనున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా స్థానిక టీటీడీ కళ్యాణ మండపం ఎదురు దాదాపు 10 ఎకరాల్లో పార్టీ శ్రేణులు, అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. హెలిప్యాడ్, రిసెప్షన్ స్టేజ్,ఫుడ్ కౌంటర్ వంటి పలు ముందస్తు ఏర్పాట్లను ఎమ్మెల్యే జూలకంటి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, కజ్జం సైదయ్య, జూలకంటి చిరంజీవి రెడ్డి, వెంకటరెడ్డి, యువ నాయకులు అక్కిరెడ్డి, పాపిరెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ ,సేవాగుణం, క్షమా, సమాజం పట్ల ప్రేమ పెంచేదే స్కాట్ గైడ్స్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిషనర్ పి .శ్రీనివాసరావు



**దెందులూరు, అక్టోబర్ 26:( లక్ష్యం)**
స్థానిక కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాలుగవ రోజు పిఎంసి పాఠశాల విద్యార్థుల పెట్రోల్ లీడర్ ట్రైనింగ్ క్యాంపును రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిషనర్ పి, శ్రీనివాసరావు పరిశీలించారు. ట్రైనింగ్ క్యాంపు ఉద్దేశిస్తూ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ సేవా గుణం, క్షమా, సమాజం పట్ల ప్రేమ మొదలగు మంచి లక్షణాలను పెంచేదే స్కాట్ అని, ప్రతి పాఠశాల స్కాట్, గైడ్ తప్పనిసరిగా నిర్వహించాలని, ప్రతివారం ఎకడమిక్ క్యాలెండర్లో తెలియజేసిన విధంగా తప్పనిసరిగా రెండు క్లాసులు తీసుకోవాలని, పీఎం శ్రీ పాఠశాలలో శిక్షణ తెలియజేసిన అంశాలు పాటిస్తూ యూనిట్లు నిర్వహించాలని స్కాట్ బలోపేతం చేయాలని తెలియజేశారు. జిల్లా సెక్రటరీ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాలంలో స్కాట్ యూనిట్లు నమోదు, మెంబర్షిప్ ఏవిధంగా పెంచాలి వంటి వివరాలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర శిక్షణ అధికారులు డి ,ప్రసాదు, ధనలక్ష్మి మరియు జిల్లా స్కాట్ ఉపాధ్యాయులు, గవ్వ శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, గణపతి, దుర్గారాణి సౌజన్య, చాందిని పాల్గొన్నారు.

# నగర ప్రజలు అప్రమతంగా ఉండాలి- కమీషనర్



**మంగళగిరి అక్టోబర్ 26 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యం లో ముందస్తు సమాచారం అందించేందుకు గాను నగర పాలక సంస్థ నుండి ప్రత్యేక కాల్ సెంటర్ నెంబర్లు (7093912653, 08645- 295193 ) ఏర్పాటు చేసామని తద్వారా సత్వర పరిష్కార చర్యలు చేపడతామని మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కమీషనర్ తెలిపారు.భారీ వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనములు కూలే ప్రమాదం ఉంది మరియు కొండ చరియలు విరిగిపడే అవకాశము ఉన్నందువలన నగర ప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లవలసినది గాను..అదే విధంగా మీ ప్రాంతములలో ముంపుకు గురైన లేదా ప్రమాదకరమైన భవనములు, గోడలు, స్థంభాలు గుర్తించిన యెడల దగ్గరలో ఉన్న సచివాలయములో కాని, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెంబర్లు ఫోన్ చేసి ముందస్తు సమాచారం తెలిపిన యెడల తగు చర్యలు చేపట్టుట జరుగునని తెలియ చేయడమైనది.నగర ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు తరుచుగా వస్తాయన్నారు.ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు బయట ఆహారాలకు దూరంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరు కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని హెల్త్ సెంటర్లో సంప్రదించాలన్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు, టెస్టు హెల్త్ సెంటర్లో అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు.

# హస్వంత్ -ఉదయ కీర్తి లను ఆశీర్వదించిన ప్రతిపాటి



**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొల్లా వెంకట సుబ్బారావు కుమారుని సత్యన్నారాయణ వ్రతకల్ప కార్యక్రమం కృష్ణనగర్ లోని వారి స్వగృహం వద్ద జరుగుచున్న పూజ కార్యక్రమానికి మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, వారి సతీమణి వెంకట కుమారిహాజరై, ఆ నూతన వధూవరులు హస్వంత్ – ఉదయ కీర్తి ని ఆశీర్వాదించరు.

# సుబ్బారాయేశ్వర స్వామి ( పుట్ట స్వామి) వారి పూజా




నందిగామ మండలం, కంచల గ్రామం నందు అనంత సుబ్బారాయేశ్వర స్వామి ( పుట్ట స్వామి) వారి పూజా కార్యక్రమంలో స్థానిక మహిళలు తో కలసి పాల్గొన్న నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి , అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం లో పాల్గొన్నారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము , అనుమోలు కిషోర్ , కొండ , కూటమి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# అస్వస్థతతో మాజీ సైనికుడు మాధవరావు అస్తమయం బాధాకరం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

**బాపట్ల అక్టోబర్26(లక్ష్యం న్యూస్)**



చీరాల నియోజకవర్గం ఈపూరుపాలెం గ్రామంలో అనారోగ్య కారణాలతో స్వర్గస్తులైన మాజీ సైనికుడు కొమ్మనబోయిన మాధవరావు పార్థీవ దేహాన్ని సందర్శించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు నివాళు లర్పించారు. ఆయన బాపట్ల మరియు చీరాల అసోసియేషన్ ల మాజీ సైనికుల తో కలిసి స్వర్గీయ మాజీ సైనికుడు మాధవరావు పార్ధీవ దేహం పై మువ్వన్నెల జెండాను కప్పి పూలమాలలు తో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, రుక్మదరరావు, ఇందేటి వెంకటేశ్వర్లు మరియు చీరాల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పావులూరి వీరయ్య చౌదరి పార్థీవ దేహానికి నివాళులర్పించిన ప్రతిపాటి





**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
గుంటూరుజిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, మిర్చియార్డ్ మాజీ డైరెక్టర్ పావులూరి వీరయ్య చౌదరి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. గుంటూరు పట్టణంలోని, వారి స్వగృహం వద్ద ఉంచిన వారి పార్థివ దేహాన్ని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి, నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించరు. నాదెండ్ల మండల ఐటీడీపి అధ్యక్షులు చుండు అనిల్ తండ్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చుండు సాంబయ్య పెద్దకర్మ కార్యక్రమంసాతులూరు గ్రామంలోని వారి స్వగృహం వద్ద జరుగుతుండగా కార్యక్రమానికిమాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించచరు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబా, గట్టినేని రమేష్ జంపని వసంతరావు, బండారుపల్లి మస్తాన్ రావు, కమ్మ శ్రీనివాసరావు, నార్నె కోటయ్య, నందిగం శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాత నందాయపాలెం నుండి కర్లపాలెం వరకు సాగిన వాక్ థాన్.

**- వాక్ థాన్ లో పాల్గొన్న 300 మంది విద్యార్థులు.**

**కర్లపాలెం అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్.**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ గుంటూరు వారు సంయుక్తంగా ఆదివారం వాక్థాన్ కార్యక్రమం నిర్వహించారు. పాత నందాయపాలెం నుండి కర్లపాలెం లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు జరిగిన వాక్థాన్లో సుమారు 500 మంది వరకు విద్యార్థులు, పోలీసులు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అందరూ ఉత్సాహంగా పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వాక్థాన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ విజయ సారధి మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యం కలిసి సంయుక్తంగా వాక్థాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వాక్థాన్ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి 100 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారని అన్నారు. కర్లపాలెం హై స్కూల్, భార్గవి పబ్లిక్ స్కూల్, హైవెండ్ పబ్లిక్ స్కూల్, చింతాయపాలెం హై స్కూల్, ప్యార్లీ జడ్పీ హై స్కూల్, ఎం.వి. రాజుపాలెం జడ్పీ హై స్కూల్ల నుండి సుమారు 300 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. నందాయపాలెం నుండి కర్లపాలెం ఐలాండ్ సెంటర్ మీదుగా కర్లపాలెం లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు వాక్థాన్ సాగిందని చెప్పారు. ఆద్యంతం పోలీస్ అమరవీరుల త్యాగాలను తెలుపుతూ, పోలీస్ అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేస్తూ వాక్థాన్ నిర్వహించారని తెలిపారు.కార్యక్రమం అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆస్టర్ రమేష్ వైద్యులు సిపిఆర్ యొక్క ప్రాముఖ్యత, అది చేసే విధానం గురించి వివరించి కొందరు పోలీస్ సిబ్బంది, విద్యార్థుల చేత సిపిఆర్ చేపించడం జరిగిందని తెలిపారు. పోలీసులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను రక్షిస్తుంటారన్నారు. కానీ కొంతమంది పోలీసులు రక్షించేలోపే అపస్మారక స్థితిలోకి వెళ్లిన సందర్భాలున్నాయన్నారు. అటువంటి వారికి సిపిఆర్ నిర్వహిస్తే ప్రాణాలు నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ఆస్టర్ రమేష్ వైద్యుల నేతృత్వంలో నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమం పోలీస్ శాఖకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బాపట్ల మానవతా సంస్థ మరియు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు ఎంతో సహాయ సహకారాలు అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఏఆర్ డీఎస్పీ పి. విజయ సారధి , అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ , కర్లపాలెం ఎస్సై రవీంద్ర , ఆస్టర్ రమేష్ హాస్పిటల్ తరఫున చీఫ్ డాక్టర్ భరత్ , డాక్టర్ సురేష్ , దాసరి అనూష , మానవతా సంస్థ మరియు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, ట్రెజరర్ తూనుగుంట్ల లలితబాబు , సెక్రటరీ పరమం , స్థానికంగా ఉన్న వివిధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వాక్ థాన్ లో పాల్గొన్న పోలీస్ లు,విద్యార్థులు.


విద్యార్థులకు సీపీఆర్ చేసే విధానం ను తెలుపుతున్న డాక్టర్.

# ఆర్థిక విధ్వంసం.. అవినీతి..దోపిడీ తప్ప...



**- పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణపై జగన్ అవగాహన శూన్యం : ప్రత్తిపాటి.**
**- జగన్ ఆర్థిక విధ్వంసాన్ని సరిచేసి కేవలం 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడమే అందుకు నిదర్శనం : ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
దేశ, విదేశీ పెట్టుబడుల ఆకర్షణతో రాష్ట్ర పురోగతి, యువతకు ఉపాధి కల్పన, ప్రజలకు సంపద పంపిణీయే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నిర్విరామ కృషి చేస్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి యూఏఈలో, లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించి, రాష్ట్రంలోని వనరులు, అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వివరించి, పారిశ్రామికవేత్తలను మెప్పించడంలో విజయం సాధించారు. ఏపీ పేరు ప్రఖ్యాతులు బ్రాండ్ ను అంతర్జాతీయంగా ప్రమోట్ చేయడంలో ఇరువురూ ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం నేరుగా కల్పించే అవకాశాలు, భూకేటాయింపులు, పారిశ్రామిక పాలసీల వివరాలు, ప్రోత్సాహకాల గురించి తెలియచేస్తూ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతే తమ గమ్యమని చాటిచెబుతున్నారు. కేవలం 16 నెలల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణే వారి పనితీరుకు నిలువెత్తుసాక్ష్యం. ఆ క్రమంలో వారు సాధించిన మరో అతిపెద్ద విజయమే విశాఖలో గూగుల్ డేటా సెంటర్, ఏఐ హబ్ ఏర్పాటు. పెట్టుబడిలో "ట్యాక్స్ రిట్రోస్పెక్టివ్ విధానం ఉండకపోవడం" వంటి ఒప్పందాలతో పారిశ్రామికవేత్తలను రాష్ట్రంవైపు ఆకర్షించడంలో లోకేశ్ వేగంగా స్పందిస్తున్నారు. ప్రపంచంతో పోటీపడుతూ పెట్టుబడుల ఆకర్షణలో మునిగి తేలుతున్న చంద్రబాబు, లోకేశ్ ల పనితీరుతో వారు తమ లక్ష్యాలను తేలికగా సాధించి, ఇచ్చిన హామీ ప్రకారం 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తారనే గట్టి నమ్మకం రాష్ట్రయువతలో నానాటికీ బలపడుతోంది.

**చంద్రబాబు, లోకేశ్ ల పెట్టుబడుల ఆకర్షణా యజ్ఞాన్ని అడ్డుకోవాలన్నదే జగన్ కుట్ర**
చంద్రబాబు లోకేశ్ ల నిర్విరామ కృషి ఫలిస్తే.. తన విద్వేష, విష రాజకీయాలకు కాలం చెల్లుతుందన్న ఆందోళన జగన్ ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. చంద్రబాబు, లోకేశ్ తలపెట్టిన పెట్టుబడుల ఆకర్షణా యజ్ఞాన్ని అడ్డుకోవాలనే ఏకైక లక్ష్యంతో జగన్ కుట్రలు చేస్తున్నాడు. ఆ క్రమంలోనే ఇటీవల మీడియా సమావేశం పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబే లక్ష్యంగా మతిలేని విమర్శలు చేశాడు. అసత్యాలు, అబద్ధాలతో ప్రజలు నవ్వుతున్నారనే సోయికూడా లేకుండా ఉమ్మడి ఏపీని ప్రగతిపథాన నిలిపిన ఐటీ విప్లవం సహా.. మొన్నటి గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం వరకు అన్నీ తనకుటుంబ ఘనతలుగా చెప్పుకునే ప్రయత్నం చేశాడు. రాష్ట్రానికి పరిశ్రమలు..పెట్టుబడులు వచ్చి, యువతకు మేలు జగన్ కు ఎప్పటికీ మింగుడుపడవని అతని ప్రవర్తన, ఆలోచనావైఖరే తెలియచేస్తున్నాయి. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెట్టుబడుల పేరిట మొక్కుబడిగా చేసిన విదేశీ పర్యటనలు.. తూతూమంత్రంగా చేపట్టిన దావోస్ పర్యటన ఫలితాలు, కోడి.. గుడ్డు కథలే అందుకు నిదర్శనం. 2019-24 మధ్య రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమల కంటే జగన్ భయపెట్టి తరిమేసినవే ఎక్కువ. తన అవినీతి విధానాల్లో భాగంగా రాష్ట్రంలోని పెట్టుబడుదారులు, పారిశ్రామికవేత్తల్ని జేట్యాక్స్ తో భయపెట్టిన జగన్ మార్క్ విధ్వంస పాలన రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీయగా.. పొరుగురాష్ట్రాలకు మేలుచేసిందనే చెప్పాలి. ఏపీ పేరు వింటేనే దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు బెంబేలెత్తిపోయే వాతావరణం తీసుకొచ్చిన ఘనుడు జగన్. అలాంటి వ్యక్తి తాను..తన తండ్రే తెలుగు రాష్ట్రాలను ఉద్ధరించాము. ప్రజల్ని బాగుచేశామని చెప్పడం ఆయన సిగ్గుమాలిన తనమనే చెప్పాలి. ఆర్థిక నేరాలు..%ా%.అవినీతి.. దోపిడీపై ఉన్న అవగాహన.. ఆలోచన, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి.. పెట్టుబడుల ఆకర్షణపై లేదనేది ప్రజలెరిగిన వాస్తవం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# "డా. మాదిన" కు రైతు నేస్తం పురస్కార ప్రదానం

**భారత మాజీ ఉప రాష్ట్రపతి %ఁ% తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి చేతుల మీదుగా బహుకరణ**


**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 26::**
పశు సంవర్ధక శాఖలో 31 సంవత్సరాలుగా అందించిన అత్యున్నత సేవలకు గుర్తింపుగా డా. మాదిన ప్రసాదరావు కు "రైతు నేస్తం" పురస్కారాన్ని భారత పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మరియు తెలంగాణ వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రదానం చేశారు. హైదరాబాద్ స్వర్ణ భారతి ట్రస్ట్ లో రైతునేస్తం మరియు ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో వినూత్న సేవలు అందించే శాస్త్రవేత్తలు,విస్తరణ అధికారులు,ఆదర్శ రైతులకు ఇచ్చే అవార్డుల ప్రధానోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు.విధినిర్వహణ: 22 సంవత్సరాలు పశు వైద్యునిగా శ్రీకాకుళం జిల్లాలో రూరల్ మండలాలలో మూగ జీవాలకు వైద్య సేవలు అందించారు. టెక్కలి డివిజన్ లో అనేక గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో ముఖ్య భూమిక పోషించారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో డా. మాదిన పనిచేసిన ప్రతీ పశు వైద్య కేంద్రానికి శాశ్వత భవనాలు సమకూర్చడంలో విశేష కృషి చేసి సఫలం అయ్యారు. శ్రీకాకుళం జిల్లా ఆసుపత్రిలో సహాయ సంచాలకునిగా 5 సంవత్సరాలు సేవలు అందించి, ప్రస్తుతం విశాఖపట్నం జిల్లాలో పలు పథకాలకు సమర్థమైన నోడల్ అధికారిగా గుర్తింపు పొందారు.

**విస్తరణ సేవలు**
ప్రభుత్వ పథకాలు పట్ల, పశు సంవర్ధక రంగంలో నూతన నూతన శాస్త్రీయ విధానాల పట్ల అవగాహన పెంచేందుకు అనేక వీడియోలను రూపొందించి స్వంత యూట్యూబ్ చానెల్ ద్వారా అన్నదాతలకు చేరువ అయ్యారు.
ఈటీవీ అన్నదాతలో 200 ప్రచారాలు, ఆకాశవాణి లో 15 ప్రసంగాలు,ప్రముఖ వ్యవసాయ అనుబంధ మాస పత్రికలలో పలు వ్యాసాలు, పుస్తకాల రచనలు ద్వారా మరింతగా ప్రాచుర్యం పొందారు.

**లఘు చిత్రాల రూపకల్పన**
డాక్టర్ గానే కాదు యాక్టర్ గా కూడా స్వీయ దర్శక నిర్మాణ సారధ్యంలో పాడి రైతులకు మరింతగా అవగాహన కలిగించేందుకు పలు లఘు చిత్రాలను రూపొందించి అధికారుల మన్ననలను పొంది, పలు శిక్షణా కార్యక్రమాలలో ఉపయుక్తమైన అంశాలను ప్రయోగాత్మకంగా వివరించేందుకు డా. మాదిన రూపొందించిన వీడియోలు ఉపయుక్తం అయ్యాయి.

**రైతును పారిశ్రామిక వేత్తగా శిక్షణ**
ప్రతీ రైతును పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దాలన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విశాఖ లో రాష్ట్ర స్థాయి శిక్షణా సంస్థ ద్వారా పాడి,జీవాలు,కోళ్ళు పెంపకంలో అనేక మంది ఔత్సాహిక రైతులకు, పశు వైద్యులకు, సిబ్బందికి శిక్షణ తరగతులు బోధించారు.నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మరియు ప్రధాన మంత్రి ఉపాధి కల్పన మొదలైన పథకాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు.

**అవార్డులు మరియు పురస్కారాలు**
పశు సంవర్ధక శాఖలో ప్రతిష్టాత్మక డా.సి. కె.రావు బంగారు పతకాన్ని 2007లోనూ,కేంద్ర ప్రభుత్వ సంస్థ చే ఉత్తమ ప్రచార విస్తరణ అధికారిగా 2023లోనూ, జిల్లా స్థాయిలో 10 రిపబ్లిక్ మరియు స్వతంత్ర దినోత్సవ పురస్కారాలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు,ప్రజా ప్రతినిధులచే



సన్మానాలు,సత్కారాలు పొందారు.

**ప్రతిస్పందన**
రైతులు చూపించే ప్రేమాభిమానాలు ప్రతీ క్షణం నన్ను ఉత్తేజపరుస్తున్నాయి. ప్రతిష్ఠాత్మకమైన ఈ రైతు నేస్తం అవార్డు ను ప్రముఖుల నుండి అందుకోవడం నా పూర్వజన్మ సుకృతం.ఈ స్ఫూర్తితో రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యక్షంగా మరియు ఎప్పటిలాగే మరింతగా సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతీ రైతుకు, ప్రతీ రోజు సేవలను అందించేందుకు కృషి చేస్తాను.డా. మాదిన ప్రసాదరావు కు అవార్డ్ వచ్చిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డా.దామోదర్ నాయుడు, రాష్ట్ర ముఖ్య కార్య నిర్వహణ అధికారి డా. శ్రీనివాస్ రావు, అదనపు డైరెక్టర్ డా.ఎండ సింహాచలం, జాయింట్ డైరెక్టర్ డా. కరుణాకర్, డా.శంకరరావు ,ఉప సంచాలకులు డా. చంద్ర శేఖర్ గోళం శ్రీకాకుళం శ్రీకాకుళం, పార్వతీపురం జిల్లా జాయింట్ డైరెక్టర్స్ డా.రాజగోపాల్,డా.మన్మధరావు అభినందనలు తెలియజేశారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

# తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజలకు అండగా ఉండాలి..-డాక్టర్ భార్గవరెడ్డి

– అక్టోబర్ 28,మంగళవారం జరగవలసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేక నిరసన ర్యాలీ నవంబర్ 4 కు వాయిదా..

**సత్తెనపల్లి,అక్టోబర్ 26(లక్ష్యం న్యూస్):**
మొంథా తుఫాను శరవేగంగా వస్తున్న నేపథ్యంలో వైఎస్సార్సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి మాట్లాడుతూ.. మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారని, అలాగే నాయకులు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారని తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 28వ తేదిన (మంగళవారం) అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో తలపెట్టిన ర్యాలీని మొంథా తుఫాను కారణంగా నవంబర్ 4 వ తేదీకి వాయిదా వేయడమైనదని తెలియజేశారు..


నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి

# తుఫాను ముప్పు పొంచి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కమిషనర్

**తెనాలి అక్టోబర్26(లక్ష్యంన్యూస్)**

రాష్ట్రానికి తుఫాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో తెనాలి పట్టణంలో ప్రజలు అప్రమత్తతగా ఉండాలని కమిషనర్ అప్పలనాయుడు పేర్కొన్నారు. గత రెండు రోజుల నుండి శానిటేషన్ ఇంజనీరింగ్ ఇతర శాఖల అధికారులతో కలిసి పట్టణంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో తుఫాను హెచ్చరిక నేపథ్యంలో మున్సిపాలిటీ పరంగా శానిటేషన్ ఇంజనీరింగ్ ఇతర శఖల అధికారులతో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నామని కమిషనర్ అప్పలనాయుడు చెప్పారు. ప్రజలు కూడా చాలా అప్రమత్తత గా ఉండాలని దూర ప్రాంతాలకు వెళ్ళవద్దని కమిషనర్ సూచించారు. ఈదురు గాలులవల్ల కూలెందుకు అవకాశం ఉన్న చెట్లు, విద్యుత్ పోల్స్ ను ముందుగానే గుర్తించామని తుఫాన్ ప్రభావంతో ఎక్కడైనా చెట్లు విరిగిపడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలు కోరారు. పట్టణంలో డ్రైనేజీ సిస్టం ఎక్కడ బ్లాక్ లేకుండా క్లియర్ చేశామని నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎక్కడ ప్రాణం నష్టం ఆస్తి నష్టం జరగకుండా తీసుకుంటున్న జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ అప్పలనాయుడు చెప్పారు.



# మరువలేని సంగీత సారధి సాలూరి



**తెనాలి అక్టోబర్ 26(లక్ష్యంన్యూస్)**
మదిలో వీణలుమ్రోగే ఆశలన్నీ చెలరేగే,నీవులేక వీణ పలుకలేనన్నది, మ్రోగింది కళ్యాణ వేళ, ఈ రేయి తీయనిది, ఖుషి ఖుషి గా నవ్వుతూ ఇలా ఏ పాట విన్నా, గాల్లో తేలిపోవాల్సిందేనని అదే సాలూరు రాజేశ్వరరావు ప్రత్యేకత అని వక్తలు నివాళులు అర్పించారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో అభ్యుదయ కళా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాలూరి రాజేశ్వర రావు వర్ధంతి సభ జరిగింది. సభకు రంగస్థలం కళాకారుల సంఘం తెనాలి కార్యనిర్వాహక అధ్యక్షులు గరికపాటి సుబ్బారావు అధ్యక్షత వహించారు. సభకు కళా సమితి కార్యదర్శి బెల్లంకొండ వెంకట్ స్వాగతం పలికారు. అరసం జిల్లా అధ్యక్షులు కనపర్తి మాట్లాడుతూ సాలూరి సంగీతం సాలూరి వారి సొంతం అని జీవిత విశేషాలను వివరించారు. సంగీత ప్రొఫెసర్ కళ్యాణి మాట్లాడుతూ సాలూరి వారి ఒక్కొక్క పాట ఒక్కొక్క ఆణిముత్యం అని వారి బాటలో నేటితరం ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. నటుడు దర్శకుడు పాతూరి సుబ్రహ్మణ్యం, భీమేశ్వర ప్రసాద్, రచయిత ఆళ్ల నాగేశ్వరరావు, ఎంవి రఘునాథరావు, దేవరపల్లి నీలాంబరం, బొల్లిమంత కృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో ఓతుకోలు మార్కండేయులు,బొడా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభంలో సాలూరి రాజేశ్వర రావు చిత్రపటానికి సంగీత కళాకారులు గాయకులు పూలమాలతో నృత్యంజలి ఘటించారు. సభలో గాయకులు చిరంజీవి కన్నెగంటి మౌనిక,కళ్యాణి, నీలాంబరం విజయసారధి లు రాజేశ్వరరావు స్వర రచనలో గీతాలు గానం చేశారు.

# బీచ్ లో వ్యర్థాలు , మురుగునీరు కలవకుండా పటిష్ట చర్యలు

## పరిష్కార మార్గం దిశగా ఆంధ్ర యూనివర్సిటీ ఆచార్యులతో కలిసి బీచ్ ప్రాంతంలో పరిశీలన

– వై .ఎం. సి. ఎ . బీచ్ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టుగా కన్స్ట్రక్టడ్ వెట్ ల్యాండ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.

**విశాఖపట్నం , లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 26:**
విశాఖ నగర సముద్ర తీరంలో పలు కాలువలు ద్వారా వ్యర్థాలు, మురుగునీరు కలవకుండా శాశ్వత పరిష్కారానికి జీవీఎంసీ పటిష్ట చర్యలు చేపడుతుందని, ఆ దిశగా అనుభవజ్ఞులైన ఆంధ్ర యూనివర్సిటీ ఆచార్యులతో బీచ్ ప్రాంతంలో పర్యటించి పరిశీలనలు జరిపామని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన జీవీఎంసీ అధికారులతో , ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ లో అనుభవజ్ఞులైన విశ్రాంత ప్రొఫెసర్ ఎస్. రామకృష్ణారావు, ఆంధ్ర యూనివర్సిటీ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఎస్. బాలా ప్రసాద్ లతో కలిసి బీచ్ లో కలుస్తున్న పలు కాలువలను ఆదివారం పరిశీలించారు. ఈ పరిశీలనలో ముందుగా ఆల్ ఇండియా రేడియో సమీపంలో జగన్నాథ స్వామి దేవాలయం వద్ద ఉన్న వంతెన కింద కాలువను పరిశీలించిన అనంతరం బీచ్ రోడ్ లో వై ఎం సి ఎ వద్ద ,బీచ్ వైపు ఉన్న కాలువ ప్రాంతాన్ని పరిశీలించి మురుగునీరు బీచ్ లో కలవకుండా చేపట్టవలసిన చర్యలపై ప్రొఫెసర్లతో కమిషనర్ చర్చించారు. ముందుగా వై.ఎం.సి.ఎ బీచ్ మురుగు నీరు చేరిన ప్రాంతంలో ఒక పైలెట్ ప్రాజెక్టుగా కన్స్ట్రక్టడ్ వెట్ ల్యాండ్ ఏర్పాటు చేసినట్లయితే సమస్యకు కొంత పరిష్కారం ఏర్పడుతుందని , అందువలన కలిగే ప్రయోజనం దృష్ట్యా బీచ్ లో కలుస్తున్న మిగిలిన కాలువల వద్ద కూడా వాటిని ఏర్పాటు చేసుకోవాలని ప్రొఫెసర్లు పలు సలహాలను అందించి కమిషనర్ కు సూచించగా .., దానివలన కలిగే ప్రయోజనాలపై కమిషనర్ ప్రొఫెసర్లతో సుదీర్ఘ చర్చ జరిపి అందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కార్యనిర్వాహక ఇంజనీరు ఏడుకొండలకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం వై ఎం సి ఎ కాలువ వద్ద స్క్రీన్ లను , మురుగునీరు పారుతున్న ప్రక్రియను పరిశీలించి సంబంధిత సహాయక ఇంజనీర్లు నిత్యం కాలువలను పరిశీలించి, అడ్డంకులు లేకుండా తగిన చర్యలు చేపట్టేలా ఆదేశించాలని కార్యనిర్వాహక ఇంజనీర్ ఏడుకొండలు కు కమిషనర్ ఆదేశించారు.

**" బీచ్ తీరంలో వ్యాపారస్తులు వ్యర్థాల నిర్వహణపై పరిశుభ్రత పాటించనందుకు జరిమానాన్ని విధించిన కమిషనర్ "**
బీచ్ లో వై ఎం సి ఎ పార్కింగ్ ప్రదేశంలో ఉన్న ఒక దుకాణం ముందు అధికంగా పేరుకుపోయి ఉన్న వ్యర్థాలను గమనించిన కమిషనర్ దుకాణదారుడు వ్యర్థాలు నిర్వహణపై పరిశుభ్రత పాటించడం లేదని ఐదు వేల రూపాయలను ఆ దుకాణానికి జరిమానాలను విధించి వెంటనే వారిచే చెల్లింప చేశారు.విశాఖ నగరంలో నిత్యం బీచ్ తీర ప్రాంతాలకు సందర్శకులు అధిక సంఖ్యలో వస్తున్నందున వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు విచ్చలవిడిగా దుకాణాల ముందు వ్యర్థాలను పడవేస్తూ బీచ్ పరిసర ప్రాంతాలను, ఆహ్లాద వాతావరణాన్ని అపరిశుభ్రపరుస్తున్నారని, అటువంటి వారిపై జరిమానాలను విధించాలని అవసరమైనట్లయితే సంబంధిత షాపులను తొలగించాలని అందుకు జీవీఎంసీ ఎన్ఫోర్స్మెంట్ వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే బీచ్ తీర ప్రాంతంలో సందర్శకులు ,వ్యాపారస్తులు వ్యర్థాలను పడవేయకుండా వారికి అవగాహన కార్యక్రమాలను కూడా చేపట్టాలని , బీచ్ తీర ప్రాంతాలతో పాటు అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ కు, జోనల్ కమిషనర్ శివప్రసాద్ కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజు మురళీకృష్ణ సహాయక వైద్యాధికారులు బి.ప్రసాదరావు, కృష్ణంరాజు, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు,శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు, వార్డ్ శానిటరీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# బాసట(సామాజిక సాంస్కృతిక వేదిక) ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



**యడ్లపాడు అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
గ్రామంలోనికామ్రేడ్ పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలోజి బి ఆర్ ఫౌండేషన్ సహకారంతో బాసట( సామాజిక సాంస్కృతిక వేదిక) ఆధ్వర్యంలో ఆదివారం రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహించరు. షుగరు,బిపి,ఫిట్స్,పక్షవాతం, వ్యాధులకు సంబంధించిన పేషెంట్స్ కు డాక్టర్ల పర్యవేక్షణలో రెండు నెలలకు సరిపడా మందులను ఇవ్వడం జరిగింది.ఈ క్యాంపులో డాక్టర్ గుంటుపల్లి భవ్య తేజ, డాక్టర్ సొంటినేని భవ్య శ్రీ,పేషెంట్స్ కు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ క్యాంపులో 260 మంది పేషెంట్స్ కు మందులు అందజేశారు. క్యాంపు నిర్వహకులు బాసట అధ్యక్షులు కాళిదాసు, ట్రెజరర్ కేత రామ బ్రహ్మం, సభ్యులు పోపూరి శ్రీనివాసరావు, రావూరి సురేష్ , ముత్తవరపు వేణు, బచ్చు రాజేష్, గోనుగుంట్ల కిరణ్ , కోయ రామోజీ, చిట్టిపోతు రరంగారావు, ముత్తవరపు ధర్మ తేజ పాల్గొన్నారు. నారాయణ హై స్కూల్, విద్యార్థినులు వాలంటీర్లుగా వ్యవహరించారు.రిటైర్డ్ లెక్చరర్ రావూరి దేవయ్యవాలంటీర్లు అందరికీ భోజన సదుపాయాన్ని కల్పించారు.వారికి క్యాంపు నిర్వహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తుఫాన్ ను ఎదుర్కునేలా క్షేత్రస్థాయి అధికారులను సన్నద్ధం చేయాలి

## మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 26:- అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సోమవారం ఉదయాన్నే క్షేత్రస్థాయి పర్యటన చేయాలని, అక్కడి అధికారులతో సమావేశాలు నిర్వహించి తుఫాన్ ను ఎదుర్కునేలా సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. జేసీబీలను, ఇతర యంత్రాలను సిద్ధంగా ఉంచుకునేలా, తుఫాన్ షెల్టర్ భవనాలను సిద్ధం చేసుకునేలా, కనీస వసతులు సమకూర్చేలా అప్రమత్తం చేయాలన్నారు. ప్రధానంగా కొండవాలు ప్రాంతాల్లో ఉండే ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు, అక్కడేమైన జరిగితే సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, అక్కడి అధికారులతో చర్చించిన అంశాలపై 12 గంటలకు కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం ఉంటుందని, అధికారులంతా క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను, పరిస్థితులను నివేదించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయా మండల, నియోజకవర్గ కేంద్రాలకు నిర్ణీత సమయానికి చేరుకోవాలని, అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదివారం సాయంత్రం ప్రత్యేక ఉత్తర్వులు ద్వారా సూచించారు. మధ్యాహ్నం 12 గంటల లోపు క్షేత్రస్థాయి పర్యటన ముగించుకొని కలెక్టరేట్ లో నిర్వహించే జిల్లాస్థాయి సన్నద్ధత సమావేశానికి చేరుకోవాలని ఆదేశించారు.

# బీటీ రోడ్డు భారీ గుంతకు మరమ్మతులు

## -మంత్రి లోకేష్ కు వాహనదారుల కృతజ్ఞతలు.

**మంగళగిరి అక్టోబర్ 26 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి )**
మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం నుంచి ఏపీ సచివాలయం వైపు వెళ్లే బీటీ రహదారి పై ఏర్పడిన భారీ గుంతకు మరమ్మతులు చేపట్టారు. బీటీ రహదారిపై భారీ గుంత...ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు.... అంటూ ఆదివారం సామాజిక మాధ్యమాల్లో వచ్చిన కథనంపై స్పందించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ అధికారులు యుద్ధప్రాతిపదికన భారీ గుంత కు మరమ్మతులు చేపట్టారు. తమ రాకపోకల ఇబ్బందులను తీర్చిన పలువురు వాహనదారులు, స్థానిక ప్రజలు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# మెడికల్ కాలేజీకి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**పెదకాకాని, అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్:**
పెదకాకాని గ్రామం లో రాష్ట్రమెడికల్ కాలేజీకి వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు అలాగే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మరియు హాస్పిటల్స్ ప్రైవేటీకరణ చేసే భాగంలో ప్రజలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాన్ని ఖండిస్తూ పెదకాకాని గ్రామంలో లూధరగిరి, యువజన నగరం, మరియు పాతూరు సెంటర్లోని బ్రహ్మం గుడి దగ్గర కోటి సంతకాల కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల పార్టీ అధ్యక్షులు ముడియాల మల్లికార్జున్ రెడ్డి, వైయస్సార్సిపి రాష్ట్ర నాయకులు గోళ్ళ శ్యామ్ ముఖర్జీ , రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి బండ్లమూడి భాను కిరణ్ , మండల యువజన విభాగం అధ్యక్షులు పొందుగుల కమల్ , పెదకాకాని గ్రామ పార్టీ అధ్యక్షులు సుంకర వెంకట కృష్ణారెడ్డి , మండల బూత్ కమిటీ అధ్యక్షులు సుంకర నర్సిరెడ్డి , ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు పల్లె నరేష్ , బట్టు ఆనంద్,తదితరులు దేవరపల్లి కిరణ్, పిల్లి పున్నారావు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి ఆర్థిక సాయం...



**మంగళగిరి అక్టోబర్ 26 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
పెదవడ్లపూడిలో గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్ తన మనవడు చిఎం వేదాన్స్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ఆవుల శిరీష కు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ హాజరై విద్యార్థిని శిరీష కు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. చంద్రశేఖర్ తన మనవడు వేదాన్స్ పుట్టినరోజున పేద విద్యార్థినికి విద్యను ప్రోత్సహిస్తూ ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. ప్రతి వ్యక్తి చంద్రశేఖర్ ను ఆదర్శంగా తీసుకొని తమ కుటుంబంలో జరిగే శుభకార్యాల సందర్భంలో పేద విద్యార్థుల విద్యను ప్రోత్సహిస్తూ ఆర్థిక సాయం అందించాలన్నారు. వేదాన్స్ సంపూర్ణ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయపాటి రమేష్, అన్నే నంద కిషోర్, మాదల రమేష్, జాలాది సందీప్, బొర్రా శ్రీకాంత్, కొప్పాక ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ తుఫాన్ నేపథ్యంలో తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## - తాసిల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ వెల్లడి



**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
మండల పరిధిలో ముందస్తు జాగ్రత్తగా పలు చర్యలు చేపట్టడంతో పాటు రెవిన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తాసిల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పట్టణం నుంచి వేలూరు గ్రామం వెళ్లే దారిలో ఉన్న చప్టా మునిగిపోయే ప్రమాదం ఉందని ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రవాహం పెరిగిన వెంటనే రాకపోకలు నియంత్రణ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా నరసరావుపేట నుంచి కమ్మవారిపాలెం వెళ్లే మార్గంలో లో లెవెల్ చప్టా ఉన్నట్టు అక్కడ కూడా ఇదే విధంగా చర్యలు చేపట్టినట్టు తాసిల్దార్ తెలిపారు. తుఫాన్ నేపథ్యంలో ప్రజలు కూడా తగు జాగ్రత్తలు చేపట్టాలని అవసరమైతే కంట్రోల్ రూమ్ కు గాని 9849904025 కు ఫోన్ చేసి సహాయకు చర్యలు పొందాలని తాసిల్దార్ తెలిపారు.

# తుఫాను దృష్ట్యా సోమవారం జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమంరద్దు

## -జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్.

**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 26 :**
తుఫాను దృష్ట్యా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో అక్టోబర్ 27వ తేదీన అనగా సోమవారం నిర్వహించవలసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( %ూబఎశ్రీఱఛ +తీఱవఙఝఅఛవ =వంతీవంయిఝశ్రీ ంఎర్వఎ-ా+=ా% ) కార్యక్రమమును రద్దు చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున విశాఖ నగర ప్రజలు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు చేసిన విషయాన్ని గమనించవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా కమిషనర్ ప్రజలకు తెలిపారు.



# సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బల్ల రాంబాబును పరమర్శించిన పెందుర్తి మాజీ శాసనసభ్యులు:: అన్నంరెడ్డి అదీప్ రాజ్



**పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 26:**
పెందుర్తి నియోజకవర్గం లో గత కొంత కాలంగా వెన్నుపూస సంబంధిత సమస్యతో బాధపడుతున్న సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బల్ల రాంబాబు సీనియర్ నాయకులతో కలిసి గౌతమ్ నగర్ స్వగృహంలో పరామర్శించిన పెందుర్తి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆయనతోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా ఉపాధ్యక్షులు కోడిగుడ్ల దేవి,94వ అధ్యక్షులు తమర్ల నర్సింగ్ రావు, సాంబ,మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను,మాజీ సింహాచలం ట్రస్ట్ సభ్యులు సూరిశెట్టి సూరిబాబు,కోతన రామకృష్ణ,నరవ బుజ్జి, బి కనకరాజు,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ కుమార్, జతిన్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాలు పడే వారిపై కఠిన చర్యలు ఎస్ ఐ జి అనిల్ కుమార్



**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యడవల్లి గ్రామ డంపింగ్ యార్డు సమీపంలో అక్రమంగా పేకాట (కోత ముక్క) ఆడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను రూరల్ ఎస్.ఐ. జి. అనీల్ కుమార్ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. ఎస్ ఐ జి అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్.ఐ. అనీల్ కుమార్ బృందం సోదాలు నిర్వహించి పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి పేకాట కోసం వినియోగిస్తున్న ?13,350/- (పదమూడు వేల మూడు వందల యాభై రూపాయలు) నగదును స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్.ఐ. జి. అనీల్ కుమార్ తెలిపారు. పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 26 :**
లక్ష్యం ప్రతినిధి మొంథా (%వీశీత్త్రుు%) తుఫాను హెచ్చరికల నేపథ్యంలో 27, 28 ,29 తేదీలలో జిల్లాలో భారీ వర్షాలు, పెను గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ఎం. ఎన్ హరేందిర ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు ప్రయాణాలు రద్దు చేసు కోవాలని అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని ఇంటి వద్ద సురక్షితంగా ఉండాలని, గాలులు వీచే సమయంలో చెట్ల కింద హోర్డింగ్ ల సమీపంలో ప్రజలు నిలబడరాదని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులు సముద్రం లోకి వేటకు వెళ్ల వద్దని, వేటకు వెళ్లిన వారు తిరిగి ఒడ్డుకు చేరుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి పంటలు నష్ట పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పల్లపు ప్రాంతాల్లో, కొండ వాలు ప్రాంతాలలో, నది ఒడ్డున నివసించేవారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంటుంది కాబట్టి బీచ్ లలో స్నానాలకు దిగవద్దని కోరారు.పీజీఆర్ఎస్ కార్యక్రమం తాత్కాలికంగా రద్దు.మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో 27వ తేదీ (సోమవారం) కలెక్టరేట్లో జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు.

**విద్యా సంస్థలకు శెలవు......**
మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు, అంగన్వాడీలకు 27 మరియు 28 తేదీలలో సెలవులుగా జిల్లా కలెక్టర్ ఏం. ఎన్ హరేందిర ప్రసాద్ ప్రకటించారు.

**కంట్రోల్ రూమ్ నెంబర్లు......**
తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లాలో వర్షాలు, గాలులు ఇతర ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 0891- 2590102 నకు గాని, 0891- 2590100 నకు గాని ఫోన్ చేసి తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# నాసర్ పార్ధివదేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
పట్టణ ఓల్డ్ గన్నియూత్ అధ్యక్షులు షేక్ నాసర్ వలి తండ్రి నాసర్ స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొన్నశాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి స్వగృహం వద్ద ఉన్నపార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించరు. వారివెంటషేక్ మహమ్మద్, షేక్ కాలేషా(మాజీ కౌన్సిలర్), ఇమ్మడి జానకిపతి,యూత్ జిలాని తదితరులున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ

**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
పట్టణానికి చెందిన ఏపీయూడబ్ల్యూజే (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు, సీనియర్ రిపోర్టర్ షేక్ మస్తాన్ వలి సోదరులు షేక్ నబిసా కుమార్తె వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి పలువురు పాత్రికేయ ప్రముఖులు, నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకకు రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు పలువురు పాత్రికేయ మిత్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఈ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఏచూరి శివ మాట్లాడుతూ, వధూవరులు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే, సీనియర్ రిపోర్టర్ షేక్ మస్తాన్ వలి కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి



హాజరైన ప్రముఖులకు, అతిథులకు షేక్ మస్తాన్ వలి మరియు షేక్ నబిసా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వీరితోపాటు ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి తదితరులు ఉన్నారు.


# పోలీసు కార్యాలయంలోని 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ రద్దు

## - విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్

**విజయనగరం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 26:**
విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో అక్టోబరు 27న నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' (పిజిఆర్ఎస్)ను రద్దు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ అక్టోబరు 26న ఒక ప్రకటనలో తెలిపారు. "మొంథా" తుఫాను నేపథ్యంలో వాతావరణం ప్రతికూలంగా మారుతున్నందువలన అక్టోబర్ 27, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' (పి.జి.ఆర్.ఎస్)ను రద్దు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. కావున, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదుదారులు ఎవ్వరూ జిల్లా పోలీసు కార్యాలయంకు శ్రమపడి రావద్దని, ప్రజలందరూ గవర్నమెంట్ వారి సూచనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ప్రజలకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ విజ్ఞప్తి చేసారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
రూరల్ మండలం లింగంగుంట్ల గ్రామ వాస్తవ్యులు మేడూరి శ్రీనివాసరావుకుమార్తె వివాహ నిశ్చయ తాంబూలాల వేడుక పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులుమర్రి రాజశేఖర్హాజరై కాబోయే నూతన వధూవరులు సాహితి ప్రియ - ప్రశాంత్ చౌదరి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వెలగపూడి వాస్తవ్యులు జొన్నలగడ్డ కిషోర్ మేనకోడలి వివాహ నిశ్చయ తాంబూలాల వేడుక మంగళగిరి పట్టణంలోని సి కే కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసన మండలి సభ్యులుమర్రి రాజశేఖర్ హాజరై కాబోయే నూతన వధూవరులు బొర్రా దివ్య - శ్రీనివాస్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో వారి వెంట పెరవలి జగన్నాధం, పెరవలి వాసు, కాట్రు సాంబయ్య,పూర్ణచంద్రరావు, వడ్డమాను నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు

# వాతావరణ హెచ్చరికలతో

## విద్యాసంస్థలకు సెలవు



**యడ్లపాడు అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
తుఫాను నేపథ్యంలో అక్టోబర్ 27వ తేదీ సోమవారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి 1 ఎం.నాగరత్నం ఈ విషయాన్ని ప్రకటన రూపంలో తెలియజేశారు.అన్ని పాఠశాలలు ఈ ఆదేశాలను 100 శాతం అమలు చేయాలని,ఎటువంటి విరోధం లేదా వ్యత్యాసం ఉన్నా తీవ్రంగా పరిగణలోకి తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు



**చిలకలూరిపేట అక్టోబర్ 26 లక్ష్యం న్యూస్**
ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న "మన్ కి బాత్" కార్యక్రమం లో ఆపరేషన్ "సింధూర" మరియు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి అనేక విషయాలు ప్రస్తావించినారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం, నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివ కోటిరెడ్డి, మరియు బూత్ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమం వీక్షించినారు.

## పాలకమండలి సభ్యురాలు


# శైలజకు అభినందనలు

ప్రమాణ స్వీకారం మహోత్సవంలో ఓజిలి టిడిపి నేతలు



**లక్ష్యం న్యూస్( ఓజిలి)అక్టోబర్ 26:-**
తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సభ్యురాలిగా నియమితులైన ఓజిలి టీడీపీ సీనియర్ నేత వల్లూరు సూర్యప్రకాశరావు కుమార్తె చాగణం శైలజ ఆదివారం అతిరథమహారధుల సమక్షంలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. మహోత్సవంలో ఓజిలి చెందిన టీడీపీ నేతలు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దేవాలయ అభివృద్ధికి కృషిచేసి భక్తులకు అమ్మవారి దర్శనాన్ని సులభతరం చేసే నిర్ణయాలతో మంచి పేరు తెచ్చుకోవాలని ఆమెను కోరినట్లు వారు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలంటూ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఓజిలి టీడీపీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు, ఓజిలి యువ నాయకులు కంకణాల ప్రసాద్ నాయుడు, వల్లూరు మురలీధర్ రావు, తిరుపతి టిడిపి పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య, ఏఎంసీ డైరెక్టర్ కోటీ, కార్తీక్ రాజు, అల్లా బక్షు, సూరి రెడ్డి, జయచంద్రారెడ్డి అట్ల మల్లిఖార్జున్, పెంచలయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.బి

# శ్రీ వెంకటేశ్వర భజన బృందం వారిచే గురువులకు సత్కరం:-బండ్రెడ్డి రజని



**బాపట్ల రూరల్ అక్టోబర్26(లక్ష్యం న్యూస్)**
బాపట్ల పట్టణంలో నందిరాజు తోట లోని ఆదివారం బండ్లమాంబ ఆలయం లో బండ్రెడ్డి రజని శ్రీ వెంకటేశ్వర భజన బృందం వారి గురువు పులుగు వెంకటేశ్వరెడ్డి శాలువాతో సత్కరించి పట్టువస్త్రములు అందచేశారు.మరియు పూజారి కందుల వెంకటేశ్వరమ్మ శాలువాతో రజని సత్కరించి మిగిలిన భక్త బృందం కి ఆవు దూడ తో కూడిన జూట్ బాగ్స్ ని పండు తాంబూలం తో అందచేశారు. అందరికి రజని ధన్యవాదములు తెలియచేసి కార్తీక మాసం యొక్క విశిష్టత గురించి తెలియజేశారు.

## అనుభవం లేని సంస్థకు అంబులెన్స్‌ల

# బాధ్యత అప్పగిస్తారా?

(మొదటిపేజీ తరువాయి )

### ఎక్స్ వేదికగా విడదల రజినీ..

"వైయస్ఆర్‌సీపీ హయాంలో ఆ అంబులెన్సుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాం. కానీ టీడీపీ ప్రభుత్వం వాటిని తమ సంపాదన కోసం వాడుకుంటోంది. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ కాలంలో అనేక కొత్త అంబులెన్సులను తెచ్చాం. సాంకేతికంగా కూడా వాటిని మరింత అభివృద్ధి చేసి 24%ఇ%7 అందుబాటులో ఉంచాం. ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో మేళ్లు చేశాం. ఆ అంబులెన్సుల ద్వారా పల్లెలు, పట్టణాల్లోని ప్రజలకు అత్యవసర పరిస్థితుల సమయంలో ప్రాణాలు కాపాడటానికి వీలయింది. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ అంబులెన్సుల కాంట్రాక్టును భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారుఆ సంస్థ డైరెక్టర్ టీడీపీ నేత డాక్టర్ పవన్ కుమార్ దోనేపూడి. ఆయన గతంలో టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడుగా కూడా పని చేశారు. ఆయన సంస్థ టర్నోవర్ కేవలం రూ.5.52 కోట్లు మాత్రమే. అలాంటి ఆర్థిక సామర్థ్యం లేని సంస్థకు 108, 104 నిర్వహణ కాంట్రాక్టును ఎలా కట్టబెడతారు?. ఎంతో అనుభవం ఉన్న %+ఎఖ, జువీ=×% లాంటి సంస్థలను కాదని టీడీపీ నేత సంస్థకు ఎందుకు కాంట్రాక్టు ఇచ్చారు?. అనుభవం లేని సంస్థకు బాధ్యత అప్పగించటం అంటే ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేసినట్లే. ప్రజల ప్రాణాలను గాలిలో పెట్టేలా టీడీపీ ప్రభుత్వం కాంట్రాక్టు కట్టబెట్టటం సరికాదు. ఈ కాంట్రాక్టు ఇవ్వటం ద్వారా తెలుగుదేశం పార్టీ నెలకు రూ. 31 కోట్ల మామూళ్లు తీసుకుంటోంది" అంటూ విడుదల రజని ట్వీట్ చేశారు

## వైయస్.జగన్ ప్రభుత్వం లోనే డేటా సెంటర్

# ఏర్పాటుకు ఆదానీతో ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి )

రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యమే ఈ అఘాయిత్యాలకు కారణమని, ఇంత జరుగుతున్న ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందని ఆక్షేపించారు. కర్నూలు బస్ ప్రమాదంలో చనిపోయిన వారికి పార్టీ తరపున సంతాపం ప్రకటించిన భరత్... ప్రభుత్వం నిర్లక్ష్యం తోనే నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఆయన ఏమన్నారంటే..

### చంద్రబాబు తప్పుడు ప్రచారం...

చంద్రబాబు నాయుడు తానే హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్, విశాఖపట్నానికి గూగుల్ తీసుకొచ్చానని చెప్పుకుంటున్నాడు. ఆ తర్వాతే సత్య నాదేళ్ల మైక్రోసాఫ్ట్ లో చేరాడు అని పచ్చి అబద్దాలు చెబుతున్నారు. చంద్రబాబు ఎన్టీఆర్ గారికి వెన్నుపోటు పొడిచి 1995లో ముఖ్యమంత్రి అయితే... వికీ సమాచారం ప్రకారం సత్య నాదేళ్ల మైక్రోసాఫ్ట్ లో 1992లో చేరారు. సుందర్ పిచాయ్ గూగుల్ డేటా సెంచర్ గురించి మాట్లాడుతూ ప్రధానితో మాట్లాడానని చెబితే... అది కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకుని ప్రచారం చేసుకుంటున్నారు. వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆదానీ కంపెనీ విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు పునాదులు వేశారు. సబ్‌సీ కేబుల్ ఏర్పాటుకు సింగపూర్ ప్రభుత్వంతో ఆరోజే చర్చించడం జరిగింది. ప్రజలు వాస్తవాలు గమనించాలి. ఆదానీ, ఎయిర్ టెల్, గూగుల్ సంయుక్తంగా డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్టు సుందర్ పిచాయ్ చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ఆదానీ భాగస్వామ్యం గురించి చెబితే... వైయస్.జగన్ కు క్రెడిట్ వస్తుందన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఆదానీ పేరు కూడా ప్రస్తావించడం లేదు. ఐటీకి నేనే ఆద్యుడుని, హైదరాబాద్ లో ఐటీ నేనే తెచ్చానని చెప్పుకోవడం చంద్రబాబుకి అలవాటు.. కానీ ఐటీ హబ్ ఆఫ్ ఇండియా అని బెంగుళూరుని చెబుతారు. హైదరాబాద్ కి చంద్రబాబు చేసిందేమీ లేదు. అవుటర్ రింగ్ రోడ్డు, పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే, శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు కూడా వైయస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్మిస్తే.. చంద్రబాబు చేసిందేమిటి? ప్రజలు మీ మాటలు విని, నవ్వుకుంటున్నారన్న జ్ఞానం కూడా లేకుండా పోయింది. హైదరాబాద్ సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ కి చంద్రబాబు చేసింది ఏమీ లేదు, ఒక బిల్డింగ్ మాత్రం కట్టి అంతా నేనే చేశానని చెప్పుకోవడం అలవాటుగా మారింది.

### ప్రభుత్వ నిర్లక్ష్యంతో గాల్లో కలుస్తున్న ప్రాణాలు...

ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కర్నూలు వద్ద ప్రమాదంలో దహనమైన ప్రైవేట్ ట్రావెల్ బస్సుకు ఏడాదిన్నరగా ఫిట్ నెస్ సర్టిఫికేట్ లేదు. ఫిట్ నెస్ సర్టిఫికేట్ లేకుండా తిరుగుతుంటే అధికారులు, ప్రభుత్వం నిద్రపోతున్నారా? అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేస్తే రాష్ట్రంలో ఇలాంటి వాహనాలు లక్షల్లో బయటపడతాయి. ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు? ప్రభుత్వానిది కాదా? వీరిపై సుమోటోగా సుప్రీంకోర్టు, హై కోర్టుల్లో కేసులు వేయాలి. 19 మంది ప్రాణాలను అన్యాయంగా హరించారు. ప్రమాదానికి గురైన బస్సుకు ఇన్సూరెన్స్ లేదు, బస్సుపై 16 ఇ- చలాన్లు ఉన్నాయి. ఇంతటి నిర్లక్ష్యంతో ఉన్న ప్రభుత్వానికి కొనసాగే నైతిక అర్హత లేదు.

### రాష్ట్రంలో రక్షణ కరువైన చిన్నారులు, మహిళలు...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు రక్షణ లేదు. వీరిపై దాడులు, మానభంగాలు జరుగుతున్నా... ప్రభుత్వ చర్యలు శూన్యం. రాజమండ్రి హాస్టల్ లో పదోతరగతి చదువుతున్న బాలికను దీపావళి రోజున హాస్టల్ నుంచి తీసుకుని వెళ్లిన ఇద్దరు యువకులు లైంగికంగా లోబర్చుకుంటే... పోలీసులు కంటితుడుపు చర్యలతో సరిపెట్టారు. ఇంత దారుణం జరుగుతున్నా

స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వెలుగులోకి రాని దుర్ఘటనలు చాలా జరుగుతున్నాయి. ఈ ఘటనపై బీసీ హాస్టల్ ముందు ధర్నా చేస్తే.. మా పై తిరిగి కేసులు నమోదు చేస్తున్నారు. ఘటనపై ఆగ్రహంతో ఉన్న మహిళలు హాస్టల్ ఎదురుగా స్థానిక ఎమ్మెల్యే వాసు బ్యానర్ చూసి ఆగ్రహంతో అనూయాదవ్ అనే మహిళ పేడ జల్లితే.. 10 మంది పోలీసులు ఆమె ఇంటికి వెళ్లి అరెస్టు చేశారు. దాదాపు 3 గంటలపాటు ఆమెను నిర్బంధించారు. హాస్టల్ లో బాలికకు రక్షణ కల్పించలేని పోలీసులు, ప్రభుత్వం తీరుపై ఆవేదనతో నిరసన తెలియజేస్తే అరెస్టు చేస్తారా ? 41 ఏ నోటీసులు ఇచ్చిన తర్వాత మరలా విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారు. ఇది కేవలం కక్ష సాధింపు కాదా? ప్రశ్నిస్తే మా పై కూడా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ అకృత్యాలకు రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యమే కారణం. 24 గంటలూ మద్యం దుకాణాలు తెరిచే ఉంటున్నాయి. ఇది చాలదన్నట్టు అధికార పార్టీ నేతలే ఏకంగా కల్తీ మద్యం తయారీ కుటీరపరిశ్రమలా చేపడుతూ.. ప్రజల ప్రాణాలను హరిస్తున్నారు. రాజమండ్రిలో లిక్కర్ సిండికేట్ సంభాషణలో లీకేజీలతో అసలు విషయం తేటతెల్లమవుతుంది. రాష్ట్రంలో విచ్చవిడిగా ఉన్న పేకాట క్లబ్బులపై డిప్యూటీ సీఎం వపన్ కళ్యాణ్ విచారణకు ఆదేశిస్తే... గౌరవప్రదమైన డిప్యూటీ స్పీకర్ గోదావరి జిల్లాల్లో పేకాట సహజం అని మాట్లాడ్డం విడ్డూరం.

రాజమండ్రిలో కూడా విచ్చలవిడిగా పేకాట క్లబ్బులు ఇసుక, మద్యం , భూసెటిల్మెంట్, స్పా సెంటర్లు అన్నీ ఈవీఎం ఎమ్మెల్యే అండదండలతో నడుస్తున్నాయి.

రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. ఇలాంటి వాళ్ళు ఎమ్మెల్యేలు కావటం వల్లే అరాచకాలు జరుగుతున్నాయి. ఆదిరెడ్డి కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టిందే వైఎస్ జగన్మోహన్ రెడ్డి. వైయస్ఆర్‌సీపీలో ఎమ్మెల్సీ పదవి పొంది టిడిపి అధికారంలోకి రాగానే అందులోకి దూకిన మీరు నీతులు చెప్పడం విడ్డూరం. వైయస్ జగన్ భిక్షతో మీ తండ్రి ఎమ్మెల్సీ అయ్యారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే మా పై కేసులు పెడుతున్నారు.

పోలీసులు తెలుగుదేశం పార్టీ తొత్తులుగా పనిచేయవద్దు. వంద కేసులు పెట్టినా ఇదే స్థాయిలో పోరాటం చేస్తాం. కుమ్మక్కు రాజకీయాలు స్థానిక ఎమ్మెల్యేకు అలవాటుగా మారిందన్నారు. అన్నీ త్వరలోనే భయటపెడతామన్నారు.

అనంతరం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ... ఈ నెల 28వ తేదీన చేపట్టనున్న ఆందోళన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నేతలతో కలిసన భరత్ విడుదల చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాజమండ్రిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పింది

(మొదటిపేజీ తరువాయి )పరిపాలనను ప్రజలెవ్వరూ చూసి ఉండరు. ఈ ప్రభుత్వంలో జనానికి జ్వరాలు వస్తే నేనేం చేయాలని ఒక మంత్రి అంటారు, లా అండర్ ఆర్డర్ లేదంటే.. మరొక మంత్రి నేనేమైనా లాఠీ పట్టుకోవాలా? తుపాకీ పట్టుకోవాలా? అని మండిపడతారు. అన్ని సమస్యలూ మా శాఖలోనే వచ్చేశాయి, మేమే చేయలేకపోతున్నామని మరొక మంత్రి అంటాడు. డబ్బుల్లేవు... మేం మెడికల్ కాలేజీలు ఎలా కట్టాలి? అని మరొక మంత్రి మాట్లాడతాడు. మంత్రులే ఇలా మాట్లాడితే ఇక ప్రజల సమస్యలను కింది స్థాయిలో పట్టించుకునే వారు ఎవరూ? ఎవరికైనా బాధ్యత అనేది ఉందా? మంత్రులు ఇలా మాట్లాడుతున్నారంటే.. ఇవి వారి మాటలుగా మనం చూడాల్సిన అవసరంలేదు. ఆయా సందర్భాల్లో ముఖ్యమంత్రి ఇంటర్నెల్‌గా ఏం మాట్లాడుతున్నాడో%%% ఆ మాటలే వీరి నోటినుంచి కూడా వస్తున్నాయి. ఇలా వ్యవస్థలను చంద్రబాబు పూర్తిగా గాలికి వదిలేశారు.వ్యవస్థలను సర్వనాశనం చేశారుఒకవైపు పీహెచ్‌సీ డాక్టర్ల ఆందోళనతో గ్రామస్థాయిలో వైద్య సేవలు కుటుంపడ్డాయి. మరోవైపు ఆరోగ్య శ్రీ బకాయిలతో, నెట్‌వర్క్ ఆసుపత్రులు వైద్యసేవలు నిలిపివేయడంతో పేదరోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. లక్షల మంది ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. ఇంకోవైపు ఆస్పత్రుల్లో దూదికి కూడా దిక్కు లేకుండా పోయింది. మరోవైపు విలేజ్ క్లినిక్స్‌ను నిర్వీర్యం చేశారు. ప్రజలకు అత్యంత అవసరమైన ఒక్క ఆరోగ్య రంగంలోనే ప్రస్తుతం ఇన్నిరకాల సమస్యలు ఉన్నాయి. వీటిని సత్వరం పరిష్కరించాల్సిన మంత్రి ఎదురుదాడి చేస్తున్నాడు. హేళనగా మాట్లాడుతున్నాడు. రాజకీయం చేస్తున్నాడు. కాని ప్రజలకు వైద్య సేవలను అందించడంలో మాత్రం శ్రద్ధచూడంలేదు. మరి ఇలాంటి వాళ్లు మంత్రులుగా ఉండడానికి అర్హులా? మంత్రికి పట్టదు, ముఖ్యమంత్రికి పట్టదు. మరి ఎవరికి పడతాయి ఈ సమస్యలు? దీన్ని పరిపాలన అంటామా? దీన్ని ప్రభుత్వం అంటామా? లేక వల్లకాడు అంటామా? పౌరుల ప్రాణాలు రక్షించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? అలాంటి పనికిమాలిన ప్రభుత్వంగా మార్చిన ముఖ్యమంత్రిని, ఆయన మంత్రులను ఏమంటారు? రాష్ట్రంలో అరాచకాలకు రెడ్‌బుక్ రాజ్యాంగంతో దన్నురెడ్ బుక్ రాజ్యాంగం పేరు చెప్పి%%% పొలిటికల్ గవర్నెన్స్ పేరు చెప్పి, వీధికో రౌడీని, అరాచకవాదిని తయారు చేశారు. మొన్న తునిలో ఘటన చూసినా.. మరో చోట చూసినా.. దీనికి కారణం ఈ రెడ్ బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్సే. ఇందులో ఎవరో ఒకర్ని పట్టుకుని, లేపేసి, ఖబడ్దార్ అంటూ ప్రచారంచేసుకుని, చేతులు దులుపుకుంటున్నారు. మరి మిగతా వారి సంగతి ఏంటి? లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? ఈ రాష్ట్రంలో విచ్చలవిడిగా నడుస్తున్న పేకాట శిబిరాలు, సివిల్ పంచాయతీలపై డిప్యూటీ సీఎం నేరుగా డీజీపీకి కంప్లైంట్ చేశాడు. అంటే ఈ రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో దీనికి నిదర్శనం. పైగా ఈ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ తమ ప్రాంతంలో పేకాట సర్వసాధారణమే అంటూ సమర్థించుకోవడాన్ని ఏమనుకోవాలి? ఈ రాష్ట్రంలో పేకాట క్లబ్బులు, లిక్కర్ షాపుల అభివృద్ధి తప్ప మరేమీ జరగలేదు. నేరుగా మీ ప్రభుత్వంలో ఉన్న ఒక డిప్యూటీ సీఎం పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి, వాటిని అడ్డుకోలేకపోతున్నారని ఏకంగా డీజీపీకి ఫిర్యాదు చేస్తే.. సీఎంగా చంద్రబాబు తల ఎక్కడపెట్టుకోవాలి? ఇదేనా గవర్నెన్స్ అంటే? మీ అక్రమాలపై మీ ఎమ్మెల్యేలే మాట్లాడుతున్నారుమరోవైపు తిరువూరులో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఏకంగా ఎంపీ కేశినేని చిన్ని అక్రమంగా మైనింగ్ చేస్తున్నాడని, ఇసుక ఎత్తుకు పోతున్నారని, డబ్బులు పంచి కౌన్సిలర్లను కొనుగోలు చేశారని ఏకంగా పెద్ద అవినీతి బాగోతం బయటపెట్టారు. తన అసెంబ్లీ సీటు కోసం కోట్ల రూపాయలు ఇచ్చానంటూ సాక్ష్యాలు చూపించాడు. ఇంత బాగోతం బయటపెట్టినా%%% ప్రభుత్వం ఏమీ జరగనట్టు ఉంది. మరి అంతటి అవినీతి ప్రభుత్వ కొనసాగాల్సిన అవసరం ఉందా? వీళ్లు పరిపాలించడానికి అర్హులేనా? విదేశాల్లో జల్సాలు... ప్రజా సమస్యలు గాలికి...రాష్ట్ర ముఖ్యమంత్రి విమాన మెక్కి దుబాయ్ పోతారు. మరొక షాడో సీఎం నారా లోకేష్ విమానమెక్కి సూటు, బూటు వేసుకుని ఆస్ట్రేలియాలో తిరుగుతాడు. ఇంకొకరు డిప్యూటీ సీఎంగా ఉండి కూడా ఎక్కడున్నాడో తెలియదు. ఆయన సినిమాలు ఆయనవి. సీఎం, డిఫ్యాక్టో సీఎంలు వారంలో రెండు రోజులు కనిపించరు. ఇక డిప్యూటీ సీఎం అయితే వారంలో రెండు రోజులుకూడా విజయవాడలో ఉండేది కష్టమే. ఒకవేళ ఉన్నా.. ఉదయం వచ్చి.. మళ్లీ సాయంత్రానికల్లా జంప్. ఇదేనా ప్రభుత్వాన్ని నడిపేతీరు. ఇదేనా పరిపాలన. అసలు ప్రజలంటే మీకు గౌరవం ఉదా? ప్రజాసమస్యల పట్ల ఏ మాత్రం అయినా బాధ్యత ఉందా? భారీ వర్షాలపై వ్యవసాయశాఖను అప్రమత్తం చేసే పరిస్థితే లేదుభారీ వర్షాల వల్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఖరీఫ్ సీజన్ చివరది దశకు వచ్చిన వరి దెబ్బతింది. పత్తిరైతులు నిండా మునిగారు. ఉల్లిరైతులు ఏడుస్తున్నారు. ఇలా ప్రతి చోటా ఇవే ఇబ్బందులు. రబీ సీజన్‌కు విత్తన సరఫరాపై ఇప్పటివరకూ ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు ప్రతివారం అల్పపీడనమో, వాయుగుండమో వస్తోంది, ఇంకోవైపు తుపాను రాబోతోంది. ఇలాంటి అత్యంత ముఖ్యమైన అంశాల్లో ప్రభుత్వం ఏంచేస్తోంది? అసలు వ్యవసాయశాఖ మంత్రి పనిచేస్తున్నారా? లంచాల కోసం మధ్యవర్తిత్వం చేయలేదని, తన కింది అధికారులను బదిలీచేయడం మినహా చేసింది ఏముంది? జనాభాలో 60 శాతం మంది ఆధారపడి ఉన్న ఈ రంగం మీద ప్రభుత్వానికి సీరియస్‌నెస్ లేదంటే, అసలు వ్యవసాయం తన బాధ్యత కాదన్నట్టుగా చంద్రబాబు, ఆయన మంత్రులు బిహేవ్ చేస్తుంటే.. ఇక కిందనున్న అధికారులు ఏం పనిచేస్తారు? ప్రస్తుతం సంక్షోభంలో ఉన్న వ్యవసాయాన్ని గట్టెక్కించడానికి మీరేం చేస్తారు? రైతులను నిలువునా దగా చేయడమేనా చంద్రబాబు విజనరీ?చంద్రబాబు తానేదో పెద్ద విజనరీనంటూ, రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తానని చెప్పుకుంటూ గతంలో మేం అమలు చేసిన అన్ని విధానాలన్నింటినీ ఆపేశారు. ఉచిత పంటల బీమా రద్దుచేశారు. ఆర్బీకేలు నిర్వీర్యం చేశారు. సున్నా వడ్డీ పంటరుణాలు నిలిపేశారు. ఆయన కొత్తగా ఏమీ చేయడం లేదు సరికదా%%% సరైన గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా రైతుల గొంతు కోశారు. వందలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇవన్నీ ప్రభుత్వంచేసిన హత్యలే. ఏరోజైనా ఏ రైతు కుటుంబాన్నైనా పరామర్శించారా? ఒక్క రూపాయి పరిహారం ఇచ్చారా? అసలు మీది ప్రభుత్వమేనా? ఫీజురియింబర్స్‌మెంట్ లేదు, వసతి దీవెన లేదు. ఫీజులు కట్టుకోలేక పిల్లలు చదువులు మానేస్తున్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో పిల్లలు అంటు రోగాలతో చనిపోతున్నారు. ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లే పిల్లల సంఖ్య 5 లక్షల తగ్గింది. ఇన్న సమస్యలు పెట్టుకుని, ప్రజలకు అండగా ఉండాల్సిందిపోయి, వారిని ఆదుకోవాల్సింది పోయి.. ఇంత దారుణంగా పరిపాలన చేస్తారా?రాష్ట్రంలో ఎనీటైం మద్యంకర్నూలు బస్సు దగ్ధం ఘటనకు కారణమైన బైక్ ను నడిపిన యువకుడు ప్రమాదానికి ముందు ఆ ప్రాంతంలోని బెల్ట్ షాప్‌లో అర్ధరాత్రి మద్యం సేవించి, బైక్ నడపడం వల్లే ఈ దుర్ఘటన జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. అర్ధరాత్రి వరకు బెల్ట్‌షాప్‌ల్లో మద్యం విక్రయాలు జరుపుతుండటం వల్ల నేడు ఒక భయంకరమైన ప్రమాదానికి కారణమైందనే ప్రశ్నలకు ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. తెలుగుదేశం నాయకులే నకిలీ మద్యాన్ని తయారు చేసి, గ్రామ గ్రామానికి బెల్ట్‌షాప్‌లకు సప్లై చేస్తున్నారు.

## కస్తూర్బా పాఠశాల కు సరస్వతీ దేవి విగ్రహం బహుకరణ.



సరస్వతీ దేవి విగ్రహం ఆవిష్కరిస్తున్న తోట వెంకటేశ్వర్లు తదితరులు.

**దాచేపల్లి, అక్టోబరు 26(లక్ష్యం న్యూస్).** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని కేసానుపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కు సరస్వతీ దేవి విగ్రహాన్ని బహుకరించారు.దాచేపల్లి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు కుటుంబం ఆయన సతీమణి దివంగత మాజీ ఎంపీటీసీ సభ్యురాలు తోట లక్ష్మీ జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దాచేపల్లి విద్య పరంగా పేద విద్యార్థులు అభివృద్ధి చెందాలని, అక్షరానికి ప్రతీక అయిన సరస్వతీ దేవి విగ్రహాన్ని బహుకరించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు నెల్లూరి రామ కోటయ్య,కోట సాయన్న, తోట వెంకట్రామయ్య,టం టం శ్రీనివాసరావు,జనసేన నాయకులు తోట నాగేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ అనిశెట్టి అరుణ, ఉపాధ్యాయనీలు తదితరులు పాల్గొన్నారు.

# స్మైల్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో విలేఖరి అన్వర్ ఖాన్ జన్మదిన వేడుకలు

## వృద్ధులతో ఆనందంగా గడిపిన మీడియా మిత్రుడు



**మంగళగిరి అక్టోబర్ 26 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి నగర పరిధిలోని రైల్వే గేటు సమీపంలో ఉన్న స్మైల్ ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రాంగణంలో ఎల్‌టివి నియోజకవర్గ విలేఖరి అన్వర్ ఖాన్ జన్మదిన వేడుకలు. ఈ సందర్భంగా తన మిత్రులతో కలిసి కలిసి అన్వర్ ఖాన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వృద్ధులతో సమయం గడిపారు.....ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకురాలు స్వాతి గౌడ్ మాట్లాడుతూ, "మీడియా మిత్రుడు అన్వర్ ఖాన్ తన పుట్టినరోజును వృద్ధాశ్రమంలో ఉన్న పెద్దల మధ్య జరుపుకోవడం సమాజానికి ఒక మంచి సందేశం. ఇటువంటి కార్యక్రమాలు వృద్ధులకు సంతోషాన్ని అందిస్తాయి" అని తెలిపారు........అన్వర్ ఖాన్ మాట్లాడుతూ, "జన్మదినం అంటే ఆనందం పంచుకునే రోజు. వయసులో పెద్దవారైనా వృద్ధుల ఆశీస్సులు పొందడం జీవితానికి అదృష్టంగా భావిస్తున్నాను. వృద్ధుల ముఖాల్లో చిరునవ్వు చూడటం నాకు అపూర్వమైన ఆనందం కలిగించింది" అని అన్నారు...ఈ సందర్భంగా వృద్ధులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి దీర్ఘాయుష్మంతుడవ్వాలని ఆశీర్వదించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఓల్డ్ ఏజ్ హోమ్ సిబ్బంది, స్థానిక మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 47 వార్డులో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న :: కె.కె రాజు..



**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 26 :**

ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వార్డు కప్పరాడ,బాపూజీ నగర్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 47వార్డు అధ్యక్షులు కె.సుకుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈకార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు ..లి పాల్గొని విద్యార్థులు,మేధావులు,ప్రజలు వద్ద నుండి సంతకాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు , మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు ,వాలంటరీ విభాగం జోనల్ ప్రెసిడెంట్ యం.సునీల్ కుమార్,రమేష్,రాఘవులు,సురేష్,అనిల్,కృపా,లక్ష్మణ్,భరత్,47వార్డు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO